మన
# నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A4284

www.manananationalistvoice.com epaper.manananationalistvoice.com

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 209 | 04 మంగళవారం, ఆగస్టు 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం



రిపోర్టర్లు కావలెను

మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం...

9666023180.8096660656 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.




## లాల్‌దర్వాజ బోనాలకు అన్ని ఏర్పాట్లు

### జోగినిలకు ప్రత్యేక గుర్తింపు కార్డులు

### మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**హైదరాబాద్,ఆగస్ట్3మన నేషనలిస్ట్**

లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి బోనాల సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటనలు చేశారు. జోగినిలకు ప్రత్యేక గుర్తింపు, గుర్తింపు కార్డుల జారీతో పాటు భవిష్యత్తులో వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ రోజు తెలంగాణ ప్రజలందరికీ శుభదినమని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల జాతర కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ఈసారి భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో కొంత ఒత్తిడి ఏర్పడినా, దర్శనాలు సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేశారని చెప్పారు. జోగినిలకు ప్రత్యేక గుర్తింపు కల్పించాలని వారు కోరిన విషయాన్ని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని మంత్రి వెల్లడించారు. భవిష్యత్తులో జోగినిలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని, వారికి గుర్తింపు కార్డులు జారీ చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు.

## నా విద్యార్హతలు... రుణాలు తెరిచిన కాగితం

### బోస్టన్ వర్సిటీలో చదవడంపై వారికెందుకంత కచ్చ

### బిజెపి నేతలు కూడా వారి విద్యార్హతలు తెలిపితే మంచిది

### ఆర్‌టిఐ ద్వారా సమాచార ప్రశ్నకు అభిజిత్ దీప్కే ఘాటు స్పందన



**ముంబై,ఆగస్ట్3మన నేషనలిస్ట్**

బీజేపీ కార్యకర్త ఒకరు సమాచార హక్కు చట్టం ఆర్టీఐ ద్వారా తన విద్యార్హతల వివరాలను కోరడంపై కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే స్పందించారు. బీజేపీ నేతలు కూడా కూడా తమ విద్యకు సంబంధించిన డిగ్రీలను బహిరంగపరచాలని సవాల్ చేశారు. 'నా స్కాలర్‌షిప్ లేఖ, విద్యారుణ లేఖను వెల్లడించడానికి నేను సిద్ధంగా ఉన్నా. చక్రవర్తి తన డిగ్రీని చూపిస్తారా అని అభిజీత్ ప్రధాని మోదీ విద్యార్హతను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో



## సాగునీటి ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులే లక్ష్యం

- సుప్రీంకోర్టు తీర్పుతో న్యాయపరమైన స్పష్టత
- రాష్ట్ర ప్రయోజనాలకు అనుగుణంగా సద్వినియోగం చేసుకోవాలి
- పాలమూరు-రంగారెడ్డి, సీతారామ సాగర్, డిండి, గౌరవెల్లి ప్రాజెక్టులకు ప్రాధాన్యం
- సాధ్యమైనంతవరకు ఆరు నెలల్లో పక్రియ పూర్తిచేయాలని లక్ష్యం
- 60 రోజుల్లో ప్రధాన పరిపాలనా, దరఖాస్తుల పక్రియ పూర్తి
- గౌరవెల్లి పంప్‌హౌస్‌ను సర్వసన్నద్ధంగా ఉంచాలి
- అనుమతులు రాగానే సీతారామ సాగర్ పనులు పునఃప్రారంభించాలి
- తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణకు అంతర్రాష్ట్ర విభాగాన్ని బలోపేతం చేయాలి
- మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్,ఆగస్ట్3మన నేషనలిస్ట్**

రాష్ట్ర సాగునీటి భవిష్యత్తుకు అత్యంత కీలకమైన నాలుగు ప్రధాన ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు సాధించే పక్రియను ఇకపై కాల పరిమితితో కూడిన కార్యాచరణగా ముందుకు మిగతా 2లో



## బీహార్‌లో బిజెపికి అతిపెద్ద షాక్

### బంకీపూర్ అసెంబ్లీలో ప్రశాంత్ కిశోర్ భారీ విజయం

### 30 ఏళ్ల కంచుకోటను బద్దలు కొట్టిన ప్రశాంత్

**పాట్నా,ఆగస్టు 3మన నేషనలిస్ట్**

బిహార్‌లో సరికొత్త రాజకీయం ఆవిష్కృతం అయ్యింది. అలాగే బిజెపికి అతిపెద్ద షాక్ తగిలింది. బంకీపూర్ శాసనసభ ఉపఎన్నికలో జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిషోర్ సంచలన విజయం సాధించారు. గత 30 ఏళ్లుగా బిజెపికి కంచు కోటగా ఉన్న ఈ నియోజకవర్గంలో పీకే గెలుపు జెండా ఎగరేశారు. ప్రశాంత్ కిశోర్ తన సమీప బీజేపీ అభ్యర్థి నీరజ్ సిన్హాపై 18,953 ఓట్ల భారీ తేడాతో ఘన విజయం సాధించారు. ఉదయం కౌంటింగ్ మొదలైనప్పటి నుంచీ బీజేపీ నేత నీరజ్ కుమార్ కంటే ముందంజలో ఉన్న ప్రశాంత్ కిశోర్ ఒక్కో రౌండ్ ముగిసేసరికి తన ఆధిక్యాన్ని అంతకంతకూ పెంచుకున్నారు. మిగతా 2లో



## సమన్వయంతో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు

### సమర్థంగా 1అమలుకు కలసి పనిచేయాల్సిందే

### అధికారులతో సమీక్షలో సిఎస్ స్పష్టీకరణ

**హైదరాబాద్,ఆగస్ట్3మన నేషనలిస్ట్**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే పలు అభివృద్ధి పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు మరింత పటిష్టంగా అమలయ్యేందుకు వివిధ శాఖల మధ్య సమన్వయము అవసరమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో వివిధ శాఖల ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జయేష్ రంజన్, వికాస్ రాజ్, మహేష్ దత్ ఎక్క, సవ్య సాచి ఘోష్, వాణి ప్రసాద్, దాన కిషోర్, నవీన్ మిట్టల్,ముఖ్య కార్యదర్శులు సందీప్ సుల్తానియా, అహ్మద్ నదీమ్, క్రిస్టినా చొంగ్తూ, రఘునందన్ రావ్, కార్యదర్శులు గౌరవ్ ఉప్పల్, హరిచందన, బాల మాయాదేవి, సురేంద్ర మోహన్, ఇలంబర్తి తదితరులు హాజరయ్యారు. మిగతా 2లో

## కర్నాటక కాంగ్రెస్‌లో విస్తరణ చిచ్చు

### 20 మంది కొత్త మంత్రుల ప్రమాణం

### చోటు దక్కని పలువురు ఎమ్మెల్యేల ఆగ్రహం

### అసమ్మతి నేతల ఆందోళనలు..ధర్నాలు

### ఎమ్మెల్యే యశ్వంతరాయ గౌడ పాటిల్ రాజీనామా



**బెంగళూరు,ఆగస్టు 3మన నేషనలిస్ట్**

కర్ణాటక ముఖ్యమంత్రి డీ.కే. శివకుమార్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన మంత్రివర్గ విస్తరణ రాష్ట్ర కాంగ్రెస్‌లో చిచ్చు రేపింది. ఆగ్రహావేశాలు, ఆనందోత్సాహాలను చవిచూడాల్సి వచ్చింది. కొందరిలో విపరీతమైన ఆనందోత్సాహానికి, మరికొందరిలో తీవ్ర ఆగ్రహావేశాలకు కారణమైంది. ఏకంగా 20 మంది కొత్త మంత్రుల ప్రమాణస్వీకారంతో ఒకవైపు పండుగ వాతావరణం సంతరించుకోగా, మరోవైపు తీవ్ర అసమ్మతి, ధర్నాలు, ఆందోళనలకు దారితీసింది. మిగతా 2లో



## నిరుద్యోగులను మోసం చేసిన రేవంత్

**ఉద్యోగాల భర్తీ పేరుతో ఆటలాడుకున్నారు**

**నిరుద్యోగ నియామకాలు, భృతి హామీల విస్మరణ**

**యువత ఆందోళనలను పట్టించుకోని కాంగ్రెస్**

**మీడియా సమావేశంలో మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్**

**హైదరాబాద్,ఆగస్ట్3మన నేషనలిస్ట్**

రాష్ట్రంలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను సిఎం రేవంత్ రెడ్డి పూర్తిగా విస్మరించారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. యూత్ డిక్లరేషన్ పేరిట ప్రచారంతో కాంగ్రెస్ ఊదరగొట్టిందని విమర్శించారు. జాబ్‌లు భర్తీ చేయకపోవడంతో ఓ యువకుడు ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడని తెలిపారు. ఈ మేరకు సోమవారం పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో 20వేల పోలీసు ఉద్యోగాల ఖాళీలు ఉంటే.. 7 వేల పోస్టులకే నోటిఫికేషన్ ఇవ్వడమేంటన్నారు. ఉద్యోగాలు అడిగితే ఎండ్రిన్ తాగి చావాలని.. ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లను క్రిమినల్ వేస్ట్ అని సీఎం అంటున్నారు. ముఖ్యమంత్రి బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సీఎం వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ స్పందించరా..? యూత్ డిక్లరేషన్‌లో కాంగ్రెస్ 24 హామీలు ఇచ్చి ఒక్కటైనా నెరవేర్చిందా..? అత్యధిక క్రిమినల్ కేసులు ఉన్న రేవంత్‌రెడ్డే క్రిమినల్ వేస్ట్ అంటూ విమర్శలు గుప్పించారుఉ. సీఎం రేవంత్ రెడ్డి ఏం చదివారో కూడా నాకు డౌటే. ఆయన ఎన్నికల నామినేషన్ పత్రం సొంతంగా నింపుకోగలరా?. ఆయన ఒక్క ఇంటర్వ్యూకైనా వెళ్లారా..?' అని కేటీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.



## రెండున్నరేళ్లలో వెయ్యి రోబోటిక్ శస్త్రచికిత్సలు

### నిమ్స్ వైద్య బృందానికి సిఎం రేవంత్ రెడ్డి అభినందనలు

**హైదరాబాద్,ఆగస్ట్3మన నేషనలిస్ట్**

నిమ్స్‌లో రెండున్నరేళ్లలో వెయ్యి రొబోటిక్ శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి చేయడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ ఘనత సాధించినందుకు నిమ్స్ డైరెక్టర్ రాహుల్ దేవరాజ్‌తో పాటు వైద్య బృందం, నర్సింగ్ సిబ్బంది, ఆపరేషన్ థియేటర్ బృందానికి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే ప్రజా ప్రభుత్వ సంకల్పం నెరవేరిందన్నారు. మిగతా 2లో

## డేటా ఆధారిత పాలనకు ప్రాధాన్యం

### డేటా ఆధారిత నిర్ణయాలపై సమీక్ష

### అధికారులకు దిశానిర్దేశం చేసిన సిఎం చంద్రబాబు

**అమరావతి,ఆగస్ట్3మన నేషనలిస్ట్**

అన్ని శాఖల్లో డేటా ఆధారిత పాలనకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆర్‌టీ జీఎస్‌లో డేటా ఆధారిత నిర్ణయాలపై సీఎం చంద్ర బాబు సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. డేటా డ్రివెన్ మేకింగ్ డెసిషన్‌పై అధికారులకు సీఎం మార్గనిర్దేశర చేశారు. సీఎం సమీక్షకు ఏపీ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సాయిప్రసాద్, ఐటీ, ఆర్‌టీజీఎస్, వ్యవసాయం, మున్సిపల్, సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. రియల్ టైమ్ గవర్నెన్స్ వ్యవస్థ పనితీరుపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఆర్‌టీజీ ద్వారా పాలన మరింత సమర్థవంతంగా, సులభంగా ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ నిర్ణయాలతో డేటా వినియోగాన్ని పెంచాలని ఆదేశించారు. మిగతా 2లో

## సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య పెంపు

### విపక్ష సభ్యుల ఆందోళన మధ్య చర్చ లేకుండానే ఆమోదం

**న్యూఢిల్లీ,ఆగస్ట్3మన నేషనలిస్ట్**

సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను పెంచేందుకు ఉద్దేశించిన బిల్లుకు లోక్‌సభ సోమవారం ఆమోదం తెలిపింది. సుప్రీంకోర్టు న్యాయ మూర్తుల సంఖ్యను ప్రధాన న్యాయమూర్తితో కలిపి 34 నుంచి 38కి పెంచుతూ జారీ చేసిన ఆర్డినెన్స్ స్థానంలో ఈ బిల్లును ప్రవేశపెట్టారు. అయితే, నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారం, రామమందిర విరాళాల నిధుల దుర్వినియోగం ఆరోపణలపై విపక్ష సభ్యులు నినాదాలు చేస్తుండటంతో ఎలాంటి చర్చ లేకుండానే బిల్లు ఆమోదం పొందింది. ఆర్డినెన్స్ జారీని వ్యతిరేకిస్తూ విపక్ష సభ్యులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని కూడా మూజువాణి ఓటుతో సభ తిరస్కరించింది. మిగతా 2లో

## సింగరేణికి డీప్‌సైడ్ కోల్ బ్యాక్ దక్కదడం సంతోషకరం - కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

**న్యూఢిల్లీ,ఆగస్ట్3మన నేషనలిస్ట్**

డిప్‌సైడ్ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కడం సంతోషకరమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికులకు, కార్మికుల కుటుంబ సభ్యులకు, కార్మిక సంఘాల ప్రతినిధులకు, సింగరేణి అధికారులకు. తెలంగాణ ప్రజలకు అభినందనలు తెలిపారు. ఈ మేరకు కిషన్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. ఇటీవల.. ఒడిశాలోని నైని కోల్ బ్లాక్, తాడిచర్ల -2 బ్లాక్ సింగరేణి సిగలో చేరిన సందర్భంలో.. ఖఐక్షఅ-2 డిప్ సైడ్ బ్లాక్‌ను కూడా సింగరేణికే దక్కేలా చొరవ తీసుకోవాలని కార్మికులు, యూనియన్ లీడర్ల నుంచి డిమాండ్లు వచ్చాయని ప్రస్తావించారు. ఖఐక్షఅ-2 డిప్‌సైడ్ బ్లాక్ సింగరేణికి వచ్చే విధంగా అన్నిరకాలుగా బాధ్యత వహించానని తెలిపారు. మిగతా 2లో

# రాష్ట్రంలోని తుర్క కాశ ముస్లిం వర్గాలకు యాంత్రిక పనిముట్లను అందజేసే రాష్ట్ర స్థాయి పథకానికి దేవరకద్ర నియోజకవర్గంలోని కొత్తకోటలో ప్రారంభించిన రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజహరుద్దీన్

తుర్క కాషా ముస్లిం కమ్యూనిటీ సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తుంది: రాష్ట్ర మంత్రి మహమ్మద్ అజారుద్దీన్

క్రికెట్ ఆడటం సులువు.. కానీ రాయి కొట్టే పని ఎంతో కష్టమైనది : రాష్ట్ర మంత్రి మహమ్మద్ అజారుద్దీన్

**మన నేషనలిస్ట్ వనపర్తి జిల్లా ప్రతినిధి**



తుర్క కాషా ముస్లిం కమ్యూనిటీ అభ్యున్నతి, ఆర్థిక స్వావలంబన కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని రాష్ట్ర పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా కొత్తకోటలోని ఏటీఆర్ కన్వెన్షన్ హాల్‌లో తెలంగాణ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తుర్క కాశ ముస్లిం వర్గాలకు యాంత్రిక పనిముట్లను అందజేసే రాష్ట్ర స్థాయి పథకాన్ని మంత్రి అజరుద్దీన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవరకద్ర నియోజకవర్గానికి చెందిన 90 మంది తుర్క కాషా కమ్యూనిటీ లబ్ధిదారులకు రూ.54 లక్షల వ్యయంతో(ఒక్కో లబ్ధిదారునికి రూ.60 వేల విలువైన యూనిట్, 100శాతం సబ్సిడీతో) జనరేటర్లు, టూల్ కిట్లను పంపిణీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 2025-26 సంవత్సరానికి 2,000 మంది లబ్ధిదారులకు రూ.12 కోట్ల వ్యయంతో పనిముట్లను మంజూరు చేశారు. మంత్రితో పాటు దేవరకద్ర ఎమ్మెల్యే జీ మధుసూదన్ రెడ్డి, తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ మాట్లాడుతూ తుర్క కాషా కమ్యూనిటీ సభ్యులు అత్యంత కష్టమైన వృత్తిలో జీవనోపాధి పొందుతున్నారని, ప్రభుత్వం అందిస్తున్న జనరేటర్లు, టూల్ కిట్లు వారి ఉపాధికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. లబ్ధిదారులు వీటిని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. క్రికెట్ ఆడటం సులువు.. కానీ రాయి కొట్టే పని ఎంతో కష్టమైనదని తెలిపారు. కమ్యూనిటీ నుంచి వచ్చిన సమస్యలు, డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం సహకరిస్తుందని, షాదీఖానాల నిర్మాణానికి కూడా అవసరమైన సహాయం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో దేవరకద్ర నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారు. విద్యారంగానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ఇటీవల ముఖ్యమంత్రి కొత్తకోటలో ప్రభుత్వ పాఠశాల ప్రారంభించడం ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ అహంభావాన్ని వీడి సమాజ అభివృద్ధి కోసం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ తుర్క కాషా కమ్యూనిటీ కోసం ప్రభుత్వం తొలిసారిగా ప్రత్యేకంగా ఈ పథకాన్ని అమలు చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమాన్ని దేవరకద్ర నియోజకవర్గం నుంచి ప్రారంభించడం గర్వకారణమని తెలిపారు. ప్రజాపాలనలో అన్ని వర్గాలు, అన్ని రంగాలు సమానంగా అభివృద్ధి చెందుతున్నాయని, గతంలో తుర్క కాషా కమ్యూనిటీ సమస్యలను ఎవరూ పట్టించుకోలేదని, రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం వారి సంక్షేమం కోసం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని అన్నారు. కమ్యూనిటీ అవసరాల దృష్ట్యా షాదీఖానాల నిర్మాణానికి ప్రభుత్వం సహకరించాలని మంత్రిని కోరారు. మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ కమ్యూనిటీ సంక్షేమం కోసం విశేషంగా కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే ప్రశంసించారు. తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ రెండేళ్ల క్రితం ఏర్పడిన ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని పనిచేస్తోందన్నారు. రాయి కొట్టే పనులు చేసే తుర్క కాషా కమ్యూనిటీ సభ్యులు గతంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, వారి కష్టాలను గుర్తించిన ప్రభుత్వం ఒక్కో లబ్ధిదారునికి జనరేటర్, టూల్ కిట్ అందించే పథకానికి ఆమోదం తెలిపిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2025-26 సంవత్సరానికి 2,000 మంది లబ్ధిదారులకు రూ.12 కోట్ల వ్యయంతో ఈ పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. మైనార్టీల ఉపాధి కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నామని, రాష్ట్రంలోని 50 లక్షల మంది మైనార్టీలకు అన్ని రకాల సంక్షేమ ప్రయోజనాలు అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని చెప్పారు. శ్రమజీవులైన తుర్క కాషా సామాజిక వర్గానికి అవసరమైన పరికరాలను అందిస్తున్నామని, ఇంకా అర్హులైన వారు ఉంటే వారికీ కూడా ఈ పథకం ద్వారా లబ్ధి కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, కొత్తకోట మున్సిపల్ చైర్‌పర్సన్ పల్లవి, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్, తుర్క కాషా కమ్యూనిటీ అధ్యక్షుడు బడే సాబ్, టీజీఎంఎఫ్‌సీ ఏజీఎం ప్రవీణ్ కులకర్ణి, పవర్‌బిల్ట్ ఎగ్జిక్యూటివ్ కార్తీక్, సీడీసీ చైర్మన్ చంద్రమోహన్ రెడ్డి, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కమ్యూనిటీ సభ్యులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేస్తే సహించేదే లేదు

## యూత్ కాంగ్రెస్ నాయకులు బోడేపూడి రాజా

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ ఆగస్టు 3**




ఖమ్మం నగరంలో జరిగిన సమావేశంలో యూత్ కాంగ్రెస్ నాయకులు బోడేపూడి రాజా మాట్లాడుతూ గత రెండు రోజులుగా బిఆర్ఎస్ , బిజెపి పార్టీలు గంగిరెద్దులాట మొదలు పెట్టారు . గత 5 ఏళ్లుగా కాంపిటిటివ్ పరీక్షలకు వేణు ప్రిపేర్ అవుతున్నాడు . ఖమ్మంలో ఏ ఘటన జరిగిన కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం దుర్మార్గపు చర్య అని అన్నారు . యువతకు రేవంత్ రెడ్డి విద్య పరంగా పెద్ద పీఠ వేస్తున్నారు . దానిని సహించలేక ప్రతిపక్ష పార్టీలైన బిఆర్ఎస్ , బిజెపి సీఎం రేవంత్ రెడ్డిపై దుష్ప్రచారం చేస్తున్నారు . బిఆర్ఎస్ హయాంలో ఏమి చేశారు . గంజాయిని పెంచి పోషించి విద్యార్థుల పాలిట బిఆర్ఎస్ పార్టీ శాపంగా మారిందని ఆరోపించారు . బిజెపి పార్టీ ఎన్ని ఉద్యోగాల నోటిఫికేషన్స్ ను వేశారో... చెప్పాలి . ఢిల్లీ పార్లమెంట్ వద్ద జరిగిన విద్యార్థులపై జరిగిన దాడిని ఖండిస్తూ రాహుల్ గాంధీ తో పాటు మా ఎంపీలు మద్దతుగా నిలిచి విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయించిన సందర్భాన్ని మర్చిపోవద్దని అన్నారు . కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే దుష్ప్రచారం చేస్తున్నారు . కేటీఆర్ ప్రెస్ మీట్ పెట్టి అవాకులు చవాకులు పేలుతున్నారు . ప్రశాంతి హాస్పిటల్ లో వైద్యం తీసుకుంటున్న వేణును పరమర్శించే క్రమంలో మాజీమంత్రి పువ్వాడా గుండాయిజం ప్రదర్శించడం దుర్మార్గం . ప్రజలే గుణపాఠం చెప్పే రోజులు రానున్నాయి . ఏ ఒక్కరు అధైర్యం చెందొద్దు . రేవంత్ రెడ్డి భవిష్యత్ లో ఉద్యోగ నోటిఫికేషన్స్ వేయనున్నారు . కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మనో ధైర్యంతో ఉండాలి . కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు .

# పొలంలో నాట్లు వేసే పరిస్థితి ఎలా ఉంటుందో ఇప్పుడు ఉప్పల్ తాత్కాలిక బస్‌స్టాండ్ పరిస్థితి? అంతా బురదమయం?

ఈ బస్టాండ్ లో బస్సు ఎక్కాలంటే ప్రయాణికులకు తప్పవు తిప్పలు

బురదలోనే ఉప్పల్ తాత్కాలిక బస్‌స్టాండ్,

కూరుకుపోయిన ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సు జేసీబీతో బయటకు.. ప్రయాణికులకు నిత్యం నరకయాతన సమస్యలు పట్టవా అంటూ ప్రభుత్వంపై ప్రయాణికుల మండిపాటు

**మన నేషనలిస్ట్ మేడిపల్లి ఆగస్టు 03**

ఉప్పల్ నల్లచెరువు కట్ట వద్ద ఏర్పాటు చేసిన తాత్కాలిక ఆర్టీసీ బస్‌స్టాండ్ వర్షాలతో పూర్తిగా బురదమయంగా మారి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. సోమవారం తొర్రూరు డిపోకు చెందిన ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సు బురదలో కూరుకుపోవడంతో జేసీబీ సాయంతో బయటకు తీయాల్సి వచ్చింది. ఈ ఘటనతో తాత్కాలిక బస్‌స్టాండ్‌లో నెలకొన్న దయనీయ పరిస్థితి మరోసారి బట్టబయలైంది. ఉప్పల్‌నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనుల నేపథ్యంలో మూడు నెలలుగా జిల్లాలకు వెళ్లే ఆర్టీసీ బస్సుల స్టాప్‌ను నల్లచెరువు కట్ట సమీపానికి తాత్కాలికంగా తరలించారు. ప్రస్తుతం వరంగల్, జనగాం, తొర్రూరు, యాదాద్రి తదితర ప్రాంతాలకు వెళ్లే వేలాది మంది ప్రయాణికులు ఇదే బస్‌స్టాండ్‌ను వినియోగిస్తున్నారు. అయితే చిన్నపాటి వర్షం కురిసినా బస్‌స్టాండ్ మొత్తం బురదతో నిండిపోతోంది. మహిళలు, చిన్నారులు, వృద్ధులు బురదలోనే నడుచుకుంటూ బస్సులు ఎక్కాల్సి వస్తోందని, జారిపడి ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొన్నదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. “పొలంలో నాట్లు వేసే పరిస్థితి ఎలా ఉంటుందో ఇప్పుడు బస్‌స్టాండ్ పరిస్థితి కూడా అలాగే ఉంది“ అంటూ పలువురు వాపోతున్నారు. ప్రయాణికులే కాదు, ఆర్టీసీ డ్రైవర్లు, సిబ్బంది కూడా ఇదే సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బురదలో బస్సులు కూరుకుపోవడంతో సర్వీసులు సైతం ప్రభావితమవుతున్నాయి. అయినప్పటికీ సమస్య అధికారులకు, ప్రజాప్రతినిధులకు తెలిసినా పట్టించుకోవడం లేదని స్థానికులు, ప్రయాణికులు మండిపడుతున్నారు. బస్సులు కూరుకుపోయినా, వేలాది మంది ఇబ్బందులు పడుతున్నా




సంబంధిత శాఖలు స్పందించకపోవడంపై ప్రభుత్వ తీరును వారు తీవ్రంగా విమర్శిస్తున్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని బస్‌స్టాండ్‌లో పేరుకుపోయిన బురదను వెంటనే తొలగించి, కంకర లేదా పేవర్ బ్లాకులు వేసి శాశ్వత పరిష్కారం చూపాలని, ప్రయాణికులకు అవసరమైన కనీస మౌలిక వసతులు కల్పించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. వేలాది మంది వినియోగిస్తున్న ఈ తాత్కాలిక బస్‌స్టాండ్ సమస్యపై అధికారులు వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# న్యాయవాదుల ఆటల పోటీలు ప్రారంభం

**కరీంనగర్ మన నేషనలిస్ట్**

కరీంనగర్ జిల్లా కోర్టు న్యాయవాదులకు స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఆటల పోటీలలో భాగంగా సోమవారం నిర్వహించిన క్యారం పోటీలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్ శివకుమార్,మొదటి అదనపు జిల్లా జడ్జి వెంకటేష్ తో కలిసి ప్రారంభించారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా న్యాయవాదులకు క్యారం, ప్లేయింగ్ కార్డ్స్, క్విజ్, చెస్, సాంగ్స్, డాన్స్, మ్యూజికల్ చైర్ పోటీలను నిర్వహించనున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్, స్పోర్ట్స్, కల్చరల్ కార్యదర్శి బెజ్జంకి శ్రీకాంత్ లు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి స్వాతంత్ర దినోత్సవం రోజున జిల్లా ప్రధాన న్యాయమూర్తి చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ కిరణ్ కుమార్, క్యారం పోటీల ఇంచార్జ్ అర్జిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



మొదటిపేజీ తరువాయి

# బీహార్‌లో బిజెపికి అతిపెద్ద షాక్

పీకేకు 63,203 పోలయ్యాయి. అలానే రెండో స్థానంలో నిలిచిన బీజేపీ అభ్యర్థి నీరజ్ కుమార్ కు 44,250, మూడో స్థానంలో నిలిచిన ఆర్జేడీ అభ్యర్థి రేఖ కుమారి 14,085 ఓట్లు సాధించారు. ఈ చరిత్రాత్మక విజయం అనంతరం ప్రశాంత్ కిషోర్ మాట్లాడుతూ.. తన గెలుపు బీజేపీ హైకమాండ్‌కు ఒక బలమైన సందేశమని వ్యాఖ్యానించారు. నేర చరిత్ర కలిగిన వ్యక్తిని బిహార్ ముఖ్యమంత్రిగా చేశారని తీవ్రస్థాయిలో మండిపడిన ఆయన, సామ్రాట్ చౌదరిని వెంటనే సీఎం పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ ఉపఎన్నిక ఫలితం బిహార్ రాజకీయాల్లో సరికొత్త మార్పునకు సంకేతమని ఆయన పేర్కొన్నారు. రాజ్యసభకు ఎన్నికైన బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్.. బంకీపూర్ ఎమ్మెల్యేగా రాజీనామా చేశారు. మొదటిపేజీ తరువాయి

# సమన్వయంతో అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలు

సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి గారి దార్శనికతతో రాష్ట్రంలో పురోగతిలో ఉన్నఅనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా అమలయ్యేందుకు వివిధ శాఖల మధ్య అంతర్గత సమన్వయము అవసరమని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల పురోగతి, లక్ష్యాలు, అమలు తదితర వివరాలను సవివరంగా తెలిపే డాష్ బోర్డు ను ఏర్పాటు చేస్తున్నామని, అదేవిధంగా ఈ పథకాలు, కార్యక్రమాలు లక్ష్యాల మేరకు అమలవడానికి స్పీడ్ సెల్ కూడా ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. మరో వారం రోజుల్లో ప్రభుత్వ ఎలాగ్ షిప్ పథకాలు, కార్యక్రమాలు, ప్రభుత్వ శాఖల పనితీరు, లక్ష్యాలు, పురోగతి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, కేంద్రప్రాయోజిత పథకాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ కార్యదర్శులతో త్వరలో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారని, ఇందుకు సన్నద్ధం కావాలని కార్యదర్శులకు సూచించారు. మొదటిపేజీ తరువాయి

# రెండున్నరేళ్లలో వెయ్యి రొబోటిక్ శస్త్రచికిత్సలు

నిమ్స్‌లో ఇప్పటివరకు నిర్వహించిన రొబోటిక్ సర్జరీల్లో 90 శాతానికి పైగా ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉచితంగా నిర్వహించడం ప్రత్యేకంగా అభినందించాల్సిన విషయమని అన్నారు. ఇటీవలే రెండు వేల కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను పూర్తి చేసిన నిమ్స్, ఇప్పుడు వెయ్యి రొబోటిక్ సర్జరీల మైలురాయిని చేరుకోవటం ద్వారా కొత్త రికార్డు నెలకొల్పిందన్నారు. వైద్య రంగంలో నిమ్స్ మరిన్ని మైలురాళ్లు సాధించాలని సీఎం ఆకాంక్షించారు

మొదటిపేజీ తరువాయి

# నిరుద్యోగులను మోసం చేసిన రేవంత్

కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో యువత తీవ్ర నిరాశలో ఉందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఉద్యోగ హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలోని యువత ఒక రకమైన నిర్వేదంలో ఉందన్నారు. దేశ రాజకీయాలను గమనిస్తున్న ప్రతి ఒక్కరికీ ఈ విషయం అర్థమవుతోందని.. ఎన్నికల సమయంలో యువతను వాడుకోవడం కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు అలవాటుగా మారిందన్నారు. అసెంబ్లీలో ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ ను ప్రస్తావిస్తూ.. రెండేళ్ల క్రితం కూడా ఉద్యోగాల భర్తీపై హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. ప్రచార సభల్లో ఇచ్చిన హామీలకు విలువ లేకపోయినా, కనీసం శాసనసభలో ఇచ్చిన మాటకైనా విలువ ఉండాలని అన్నారు.

# కర్నాటక కాంగ్రెస్‌లో విస్తరణ చిచ్చు

మొదటిపేజీ తరువాయి

కేబినెట్‌లో చోటు దక్కకపోవడంతో అసమ్మతి నేతలు బహిరంగంగానే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి పదవి దక్కకపోవడంపై తీవ్ర మనస్థాపానికి గురైన ఎమ్మెల్యే యశ్వంతరాయ గౌడ పాటిల్ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. 'పార్టీ నాయకత్వం నన్ను తీవ్రంగా గాయపరిచింది. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నాను' అని ఆయన పేర్కొన్నారు. అలాగే బేలూరు ఎమ్మెల్యే గోపాలకృష్ణ కూడా రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు, మైసూర్ నాయకుడు తన్వీర్ సేట్‌కు మంత్రివర్గంలో చోటు నిరాకరించడంతో, ఆయన మద్దతుదారుడొకరు మైసూరులో విషం తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డారు. అతన్ని ప్రస్తుతం ఆసుపత్రికి తరలించగా, తన్వీర్ సేట్ నేరుగా వెళ్లి పరామర్శించారు.

మొదటిపేజీ తరువాయి

# సాగునీటి ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులే లక్ష్యం

అనుమతులు సాధించే పక్రియను ఇకపై కాలపరిమితితో కూడిన కార్యాచరణగా ముందుకు తీసుకెళ్లాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, సీతారామ సాగర్, డిండి, గౌరవెల్లి ప్రాజెక్టులను అత్యున్నత ప్రాధాన్య జాబితాలో ఉంచి, సాధ్యమైనంతవరకు ఆరు నెలల్లో ప్రాజెక్టులవారీగా పర్యావరణ అనుమతులు సాధించేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని స్పష్టం చేశారు. పర్యావరణ అనుమతుల పక్రియకు సంబంధించి సుప్రీంకోర్టు ఇటీవల వెలువరించిన తీర్పు న్యాయపరమైన స్పష్టతను కల్పించడంతోపాటు రాష్ట్ర సాగునీటి ప్రాజెక్టుల అనుమతుల సాధనకు కొత్త అవకాశాల ద్వారాలను తెరిచిందని ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకొని కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖతోపాటు సంబంధిత చట్టబద్ధ సంస్థల వద్ద పెండింగ్‌లో ఉన్న ప్రతి అర్హమైన ప్రతిపాదనను వేగంగా ముందుకు తీసుకెళ్లాలని ఆదేశించారు. సాగునీటి ప్రాజెక్టుల పర్యావరణ అనుమతులు, న్యాయపరమైన అంశాలు, పోలవరం బ్యాక్‌వాటర్ ప్రభావంపై సోమవారం రోజున రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశానికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షత వహించారు.

మొదటిపేజీ తరువాయి

# డేటా ఆధారిత పాలనకు ప్రాధాన్యం

ఆయా శాఖల వారీగా డేటా సమన్వయంపై అధికారులతో సీఎం చంద్రబాబు చర్చించారు. ఇకపోతే కేంద్రప్రభుత్వం రాష్ట్రానికి సకాలంలో పన్నుల వాటా కేటాయిస్తుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. కేంద్ర సహకారంతో ఏపీలో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అదనపు పన్నుల వాటా కేటాయింపుపై ప్రధానమంత్రి నరేంద్రమోదీకి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. సాధారణంగా ప్రతి నెలా 10వ తేదీన విడుదలయ్యే పన్నుల వాటాతో పాటు అదనంగా రూ.4,597 కోట్ల పన్నుల వాటా కేటాయించారని వెల్లడించారు. రాష్ట్ర పన్నుల వాటాను కేంద్రప్రభుత్వం సకాలంలో కేటాయించడంతో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు మరింత బలం చేకూరుస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు.

# నా విద్యార్హతలు...రుణాలు తెరిచిన కాగితం

మొదటిపేజీ తరువాయి

కాగా, బీజేపీ నాయకులు కూడా తమ విద్యార్హతలను బహిరంగపరుస్తారా? అని అభిజిత్ దీప్కే ప్రశ్నించారు. 'ఒక బీజేపీ కార్యకర్త నాపై ఆర్‌టిఐ దాఖలు చేసి, నా చదువు ఎలా పూర్తి చేశానో తెలుసుకోవాలనుకుంటున్నట్లు ఇప్పుడే చూశాను. మీ నాయకులు వారి డిగ్రీని చూపిస్తారా అని ఆయనను నేను అడగాలనుకుంటున్నా అని అన్నారు. మరోవైపు తన విద్యా నేపథ్యం ఎందుకు ఒక సమస్యగా మారింది? అని అభిజిత్ ప్రశ్నించారు. 'ఒక సాధారణ యువకుడు బోస్టన్ యూనివర్సిటీలో చదివితే వారికేం బాధ. విద్య పట్ల మీకెందుకంత వ్యతిరేకత? అని నిలదీశారు. బోస్టన్ యూనివర్సిటీ స్కాలర్‌షిప్, విద్యా రుణంతో తన చదువు కోసం ఆర్థిక సహాయం పొందినట్లు ఆయన వివరించారు. విద్యా రుణం తిరిగి చెల్లించాల్సి ఉందన్నారు. ప్రతి ఒక్కరూ దీనిపై విచారణ జరుపవచ్చని దీప్కే అన్నారు. నీట్ లీక్ వివాదంపై నిరసన ఉద్యమానికి నేతృత్వం వహించడానికి జూన్‌లో భారత్‌కు ఆయన తిరిగి వచ్చారు. మొదటిపేజీ తరువాయి

# సింగరేణికి డీప్‌సైడ్ కోల్ బ్యాక్ దక్కదడం సంతోషకరం - కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

తాను కేంద్ర మంత్రిగానే కాకుండా తెలంగాణ బిడ్డగా.. సింగరేణి శ్రేయస్సు, అభివృద్ధి, సింగరేణి కార్మికులను ప్రేమించే వ్యక్తిగా ప్రత్యేక కృషి చేశానని చెప్పుకొచ్చారు. తన సహకారం ఫలితంగా సింగరేణి విజయం సాధించడం చాలా సంతోషకరమైన విషయమని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో సోమవారం వేలం పక్రియ పూర్తయిపోయిందని వెల్లడించారు. ఈ విధానంలో సింగరేణి సంస్థకు మణుగూరు ఖఐక్షఅ-2 డిప్‌సైడ్ బ్లాక్‌ను కేటాయిస్తున్నట్లు తెలిపారు. దక్షిణ భారతదేశంలో ఉన్న ఏకైక బొగ్గు ఉత్పత్తి సంస్థ అయిన సింగరేణి సంస్థ.. ఈ డిప్ సైడ్ బ్లాక్ వల్ల సుమారు 180 మిలియన్ టన్నుల బొగ్గు రిజర్వ్ ఉన్నాయని వెల్లడించారు. ఈ సంవత్సరానికి 6 మిలియన్ టన్నుల చొప్పున 25 ఏళ్లపాటు ఈ మైన్ నడుస్తుందని స్పష్టం చేశారు. దాదాపు 2వేల మందికి ఉద్యోగాలు వస్తాయని కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఇక్కడ దొరికే ఉ-8 బొగ్గు కారణంగా.. మొత్తం రూ.43వేల కోట్లకు పైగా రెవెన్యూ జనరేట్ అవుతుందని చెప్పుకొచ్చారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వానికి రూ.10,500 కోట్లకు మించి ఆదాయం కూడా వస్తుందని వివరించారు.

# సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య పెంపు

మొదటిపేజీ తరువాయి

సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య సవరణ బిల్లు-2026ను సభలో ప్రవేశపెట్టిన సందర్భంగా కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ దాని గురించి వివరించారు. అనంతరం బిల్లుపై సభ్యులు మాట్లాడాలని సభాపతి ఓం బిర్లా కోరినప్పటికీ, విపక్షాల నినాదాలు కొనసాగడంతో బిల్లును ఓటింగ్‌కు పెట్టారు. దీంతో ఎలాంటి చర్చ లేకుండానే న్యాయమూర్తుల సంఖ్య సవరణ బిల్లు-2026కు సభ ఆమోదం తెలిపింది. ఇటీవల జనన, మరణాల నమోదు చట్ట సవరణ బిల్లు కూడా లోక్‌సభలో చర్చ లేకుండానే ఆమోదం పొందింది. తాజా బిల్లు ఆమోదం అనంతరం లోక్‌సభను స్పీకర్ వాయిదా వేశారు.

# నేటి...సమాజంలో జర్నలిస్టు...పాత్ర

**-ప్రజలకు నిజాలను తెలియజేయాలి-సమస్యలను వెలికి తీయాలి -ఎలాంటి వారినైనా ప్రశ్నించగలగాలి -ఒత్తిళ్లకు లొంగక...బెదిరింపులకు భయపడక... వృత్తి నిబద్ధత కలిగి ఉండాలి**

ప్రత్యేక కథనం :

ఒక వార్త ప్రభుత్వాన్ని కదిలించగలదు.ఒక కథనం సమాజాన్ని చైతన్యం తీసుకురాగలదు. ఒక జర్నలిస్టు అనుకుంటే అవినీతిని బట్టబయలు చేయగలడు. ఒక సంపాదకీయం సమాజాన్ని ఆలోచన చేయించగలదు. కలాన్ని ఆయుధంగా సత్యాన్ని సిద్ధాంతంగా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు కొనసాగడమే నిజమైన జర్నలిజం. నేడు ప్రపంచం సాంకేతికాన్ని అరచేతిలోకి తీసుకొచ్చింది. సమాచారం క్షణాల్లో ప్రపంచానికి వ్యాపిస్తోంది. ఇలాంటి కాలంలో వార్తలు రాయడం కంటే నిజానిజాలను గుర్తించడం ధ్రువీక రించడం ప్రజలకు పాత్రికేయం పైన నమ్మకం కలిగిం చడం సవాలుగా మారింది. సమాజంలో జర్నలిస్టు పాత్ర ఎంతో బాధ్యతాయుతమైనది. ఎంతో కీలక మైంది అని ప్రస్తుతం జర్నలిజంలోకి నూతనంగా వచ్చే వాళ్ళు తెలుసుకోవాలి...ముఖ్యంగా పాతవాళ్లు ఈ సంగతిని పూర్తిగా విస్మరించి ఏదో ఉన్నాంలే...ఏదో రాస్తున్నాం లే... మనకెందుకు తలనొప్పి అనుకుంటున్నారు..."కలం కత్తి కంటే గొప్పది" అనే నానుడికి నిజమైన అర్థం జర్నలిజం ద్వారా తెలు స్తుంది. ప్రజలకు నిజాలను తెలియజేయడం, అధి కారులను ప్రశ్నించడం, సమాజంలోని సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం జర్నలిస్టు ప్రధాన బాధ్యత.

### నాలుగో స్తంభం విలువ కాపాడాలి

అందుకే జర్నలిస్టును ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా పరిగణిస్తారు.నేటి సమాజంలో సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో... సమాచారం క్షణాల్లో ప్రపంచమంతా వ్యాపిస్తోంది.ఈ పరిస్థితుల్లో నిజమైన వార్తను ప్రజలకు వేగంగా, నిష్పాక్షికంగా అందించడం జర్నలిస్టుకు పెద్ద సవాలుగా మారిం దని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. పెద్దలు చెప్పినట్లు 100 మంది దోషులకు శిక్ష పడ్డ పరవాలేదు.ఒక్క నిర్దోషికి అన్యాయం జరగ కూడదు అన్న మాటను గుర్తుపెట్టుకోవాలి. ఎప్పుడైనా ఎవరికైనా అన్యాయం జరుగుతుంది ,జరగబోతుంది ఇక నాకు న్యాయం చేసేది ఎవరు ? అని అనుకున్న తరుణం లో వారికి తప్పనిసరిగా జర్నలిస్టు అనేవాడు గుర్తుకు రావాలి. ప్రజలకు ధైర్యం ఇవ్వగలిగే స్థాయిలో జర్నలిస్టులు ఉండాలి

### తప్పుడు సమాచారం అరికట్టగలగాలి

సోషల్ మీడియాలో అసత్య ప్రచారం, పుకార్లు, తప్పుడు సమాచారాన్ని అరికట్టడంలో బాధ్యతా యుతమైన జర్నలిజం కీలక పాత్ర పోషిస్తోంది. పోషించాలి కూడా ప్రజలకు జర్నలిజంపై విశ్వాసం కలిగించాలి. ఏది నిజం!ఏది అబద్ధం!!అన్న సంగతి స్పష్టంగా తెలిసేలా బాధ్యతగల జర్నలిజం వ్యవహరించాలి.

### కాపి టు పేస్టు కాదు

జర్నలిస్టు కేవలం వార్తలు రాసేవాడు మాత్రమే కాదు. ప్రస్తుత సోషల్ మీడియాలో వస్తున్న కొన్ని వార్తలను తీసుకొని కాఫీ టు పేస్ట్ చేసి పంపించడం జర్నలిజం కాదు. సమస్య ఎక్కడుంటే జర్నలిస్టు అక్కడ ఉండాలి. ప్రజల సమస్యలను పాలకుల సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లే వారధి.ఆయా ప్రాంతాలలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు, రహదారులు, విద్య, వైద్యం వంటి సమస్యలను, ఇంకా సమాజంలో జరుగుతున్న అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకువచ్చి సామాజికంగా నష్టం చేసే వారికి సింహస్వప్నంలా నిలిచి వాటి పరిష్కారానికి మార్గం సుగమం చేయాల్సిన బాధ్యత చిత్తశుద్ధి గల జర్నలిజనిది.

### కార్యక్రమాల కవరేజ్ మాత్రమే జర్నలిజం కాదు

రోజువారి కార్యక్రమాల కవరేజీ మాత్రమే జర్నలిజం కాదు.తమ సమీప దూర వ్యవస్థలో ప్రజలు పడుతున్న అవస్థలు, సమస్యలు,జరుగుతున్న అవినీతి, అక్రమాలు, సామాజిక అన్యాయాలపై నిర్భయంగా ప్రశ్నిస్తూ నూటికి నూరు శాతం అవిశ్రాంత కృషి సల్పుతూ అక్షర సమరం చేయగలిగే సత్తా పెంపొందించుకోవాలి. నిత్యం ప్రజా ప్రయోజనాల కోసం పని చేయాలి. ప్రతి దినం నూతన విషయాలను తెలుసుకునే దిశగా అంతర్జాతీయ,జాతీయ, ప్రాంతీయ, సంగతులను సమాచారాలను విశేషాలను ప్రజలకు అందించే వారదులుగా కొనసాగాలి.

### దాడులకు బెదరకూడదు

ప్రస్తుత కాలంలో జర్నలిస్టులపై అక్కడక్కడ దాడులు జరుగు తున్నాయి. అక్రమార్కులు బెదిరింపులకు పాల్పడు తున్నారు. రాజకీయ బలం అధికార బలం అంగ బలం ఆర్థిక బలం చూసుకొని వారిపైన వారు చేస్తున్న అక్రమ వ్యాపార లావాదేవీల పైన జర్నలిస్టులు కథనాలు రాసినప్పుడు ఇలాంటి బెదిరింపులు చేస్తారు. అయినప్పటికీ నిజమైన జర్నలిస్టు రాజకీయ, ఆర్థిక, సామాజిక ఒత్తిళ్లకు అదరకుండా బెదరకుండా ముందుకు కొనసాగాలి. కాకపోతే మనం రాసిన కథనాల ప్రకారంగా ఖచ్చితంగా సాక్ష్యం ఉండాలి ఎవిడెన్స్ తప్పనిసరి లేని పక్షంలో సమస్యల్లో చిక్కుకోవాల్సి ఉంటుంది తొందరపడి కాంట్రవర్షం వార్తలు రాసి ఇబ్బందులు పడొద్దు అన్ని ఆధారాలు ఉన్న ప్పుడే అక్రమాల వెలికితీత కథనాలు రాయాలి.అప్పుడే ప్రజలకు జర్నలిజంపై విశ్వాసం పెరుగుతుంది.

### మంచి గుర్తింపు

నిజాయితీ, నిబద్ధత, నిష్పాక్షికతను పాటిస్తూ ప్రజలకు వాస్తవాలను అందించడం ప్రతి జర్నలిస్టు ధర్మం. అలాంటి వారిని సమాజం మంచి జర్నలిస్టుగా గుర్తిస్తుంది. తగిన సమయంలో సత్కరించిన సందర్భం లేకపోలేదు...సంచలనాల కోసం కాకుండా సత్యం కోసం పనిచేసే జర్నలిస్టులే సమాజంలో శాశ్వత గౌరవాన్ని పొందుతారు. ఎక్కువగా పుస్తక పఠనం పత్రికల పట్టణం చేయాలి. జర్నలిజం దృష్టితో సమాజాన్ని అన్ని కోణాల్లో అధ్యయనం చేయగలగాలి

### ఎప్పటికప్పుడు అప్డేట్ కావాలి

గత 20 సంవత్సరాల క్రితం నాటి పరిస్థితులు ప్రస్తుత పరిస్థితులు చూస్తే అప్పట్లో మొబైల్ ఫోన్లు అందుబాటులో రాలేదు. కేవలం ప్రజలు తీసుకొచ్చిన వార్తలను విలేకరులు సేకరించిన వార్తలను కంప్యూటర్ల ద్వారా హెడ్ ఆఫీస్ సంబంధించిన (డెస్క్) కు పంపించేది కానీ ప్రస్తుతం టెక్నాలజీ ఎంతో పెరిగింది. మన చేతుల్లోనే ప్రపంచమంతా కనిపించే స్థాయికి ఎదిగింది. పాత తరం కొత్తతరం జర్నలిస్టులు ఎప్పటికప్పుడు అప్డేట్ కావాలి.

### స్వీయ పరిశీలన అవసరం

ఏది ఏమైనా మనల్ని మనం ఒక్కోసారి స్వీయ పరిశీలన చేసుకొని సమాజంలో జరుగుతున్న అక్రమాలను అన్యాయాలను ఆసరాగా చేసుకొని బెదిరింపులకు పాల్పడి మనల్ని మనం చులకన చేసుకోకూడదు. హృదయపూర్వకంగా ఇష్ట పూర్తిగా మన వృత్తి చిత్తశుద్ధిని బట్టి ఎవరైనా సంతోషంగా సహకారం అందిస్తే కాదనడానికి లేదు

### వాస్తవాలను విస్మరించకూడదు

డిజిటల్ మీడియా విస్తరించడంతో జర్నలిజం మరింత ప్రభావవంతమైంది. అయితే వేగం కోసం వాస్తవాలను విస్మరించకుండా, ప్రతి వార్తను ధృవీకరించి ప్రజలకు అందించడం అత్యంత అవసరం. ప్రజల విశ్వాసమే జర్నలిస్టుకు అతిపెద్ద సంపద

### హక్కుల సాధన...కుటుంబ సంక్షేమం

జర్నలిస్టులుగా మన బాధ్యత సమాజాన్ని సరిచేసే వారిమి మాత్రమే అనుకోవద్దు అంతకంటే ప్రాముఖ్యంగా మన కుటుంబ సంక్షేమం ఎంతో ప్రాముఖ్యం అదేవిధంగా మన ఆరోగ్య విషయాలను విస్మరించకూడదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా మనకు రావాల్సిన హక్కులను సాధించుకునేందుకు జర్నలిస్టుల హక్కుల సాధన ఉద్యమాలలో తప్పనిసరిగా పాల్గొని మనకంటూ ఒక ప్రత్యేక ముద్రను జర్నలిజంలో వేసుకునే వారిగా ఉండాలి. జర్నలిజంలోకి కొత్తగా వచ్చిన వారికి ఆదర్శ ప్రాయమైన మార్గదర్శకాలు వేసేవారిగా ఉండాలి. అంతే గాని సొంత లాభం స్వార్థం నేనే బతకాలి నేనే ఉండాలి నేనే జర్నలిస్టును అన్న నియంత పోకడలను చేసేవారు జర్నలిస్టు అని చెప్పుకోకూడదు.వసూలు రాజా అని చెప్పుకోవాలి... జర్నలిజంపై మరో కథనంతో మరిన్ని విషయాలతో త్వరలో కలుద్దాం



సీనియర్ పాత్రికేయులు
కందుకూరి యాదగిరి సూర్యాపేట

# మానవత్వం చాటిన దాదాపూర్ గ్రామ యువకులు..

## అంత్యక్రియలకు రూ.5 వేల ఆర్థిక సాయం

దోమ, మన నేషనలిస్ట్ ప్రతినిధి, ఆగస్టు 3:

వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని దాదాపూర్ గ్రామానికి చెందిన సాలేటి కిష్టయ్య గుండెపోటుతో ఆదివారం మృతి చెందారు. ఈ విషాద వార్త తెలుసుకున్న గ్రామ యువకులు మానవతా దృక్పథంతో స్పందించి, ఆయన కుటుంబ సభ్యులకు అంత్యక్రియల నిర్వహణ కోసం రూ.5,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ సంతోష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డి. శేఖర్ కలిసి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యాన్ని కల్పించారు. గ్రామ యువకులు చేసిన ఈ సహాయం అందరి ప్రశంసలను అందుకుంది.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డి. శేఖర్, ఉపసర్పంచ్ సంతోష్, వార్డు సభ్యుడు బొక్క ఆశప్ప, మిల్క్ సెంటర్ శివ, గ్రామ యువకులు కే. చెన్నయ్య, శ్యాంసుందర్, కాళ్ల శ్రీనివాస్, ప్రతాప్, అలాగే గ్రామస్తులు డబ్బు చెన్నప్ప, అంజిలయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు సత్వర న్యాయమే లక్ష్యం..

## జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించిన ఎస్పీ స్నేహ మెహ్రా

వికారాబాద్, మన నేషనలిస్ట్ ప్రతినిధి, ఆగస్టు 3:

వికారాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ సమస్యలతో వచ్చిన బాధితులను ఎస్పీ స్వయంగా కలిసి వారి సమస్యలను శ్రద్ధగా ఆలకించి, ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించారు. అందిన ఫిర్యాదులపై సంబంధిత పోలీసు అధికారులతో వివరాలు తెలుసుకున్న ఎస్పీ, చట్టపరమైన నిబంధనల మేరకు నిష్పక్షపాతంగా విచారణ చేపట్టి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటామని, ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం నిర్భయంగా పోలీసు శాఖను ఆశ్రయించాలని సూచించారు. జిల్లా పోలీసు అధికారులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శకంగా సేవలందిస్తారని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని ఎస్పీ స్పష్టం చేశారు.



## ఇబ్రహీంపట్నంలో డెబ్బై అయిదు లక్షలతో గ్రంథాలయ అదనపు గదులు ప్రారంభించిన శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి 3ఆగష్టు (మన నేషనలిస్ట్)

ఇబ్రహీంపట్నంలోడెబ్బై అయిదు లక్షలతో నిర్మించిన గ్రంథాలయం అదనపు గదులను స్థానిక శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి మరియు రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, కార్యదర్శి పి.జి.వి. రాణి ,మున్సిపల్ కౌన్సిలర్లు ,స్థానిక నాయకులు , విద్యార్థులు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.





# గుప్తనిధి పేరుతో మోసం...

## పెళ్లి పేరుతో మహిళకు వంచన!

**ఆరు సంవత్సరాలు కుటుంబ సభ్యుడిగా ఉంటూ నమ్మకం సంపాదించిన వ్యక్తిపై కేసు**
**ఇప్పటికే రెండు పెళ్లిళ్లు చేశాడనే ఆరోపణలు -- గ్రామస్తుల ఆగ్రహం -- పోలీసుల దర్యాప్తు**

తూప్రాన్, ఆగస్టు 3 (మన నేషనలిస్ట్ ప్రతినిధి):



మెదక్ జిల్లా తూప్రాన్ మండలం గుండ్రెడ్డిపల్లి గ్రామంలో గుప్తనిధుల పేరుతో ఓ కుటుంబాన్ని నమ్మించి, అనంతరం పెళ్లి పేరుతో మోసం చేశాడనే ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిపై తూప్రాన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆరు సంవత్సరాలుగా కుటుంబ సభ్యుడిగా ఉంటూ నమ్మకం సంపాదించిన అనంతరం బాధిత మహిళను వివాహం చేసుకుని, తర్వాత ఆమెను వదిలేసి వెళ్లిపోయాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటన గ్రామంలో తీవ్ర చర్చనీయాంశమైంది. బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... గుండ్రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఓ కుటుంబంలో తండ్రి మరణించడంతో ఆ కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా ఇబ్బం దులు ఎదుర్కొంటోంది. ఇదే పరిస్థితిని ఆసరాగా చేసుకున్న మిర్యాలగూడకు చెందిన నజర్ మస్తాన్ అలీ అలియాస్ హేమంత్ బాబా అనే వ్యక్తి, తనకు మంత్రశక్తులు ఉన్నా యని, ఇంట్లో గుప్తనిధులు ఉన్నాయని నమ్మబలికాడు. గుప్తనిధుల కోసం ఇంట్లో తవ్వ కాలు కూడా చేయించాడని, ఈ క్రమంలో కుటుంబానికి చెందిన బంగారం, నగదు ను తన అవసరాలకు వినియోగించుకున్నాడని బాధితులు ఆరోపిస్తున్నారు. ఇదే సమయంలో తనకు ఇప్పటికే రెండు వివాహాలు జరిగిన విషయాన్ని దాచిపెట్టి, ఆ కుటుంబంలోని రెండో కుమార్తెను వివాహం చేసుకున్నాడని గ్రామస్తులు ఆరోపించారు. గ్రామానికి తెలియని వ్యక్తితో వివాహం ఎలా జరిగిందని ప్రశ్నించడంతో అతడు గ్రామం విడిచి పరారైనట్లు తెలిపారు. అయితే సోమవారం మళ్లీ గుండ్రెడ్డిపల్లికి వచ్చిన అతడిని గుర్తించిన గ్రామస్తులు పట్టుకుని నిలదీశారు. ఆగ్రహంతో దేహశుద్ధి చేసి అనంతరం పోలీసులకు అప్పగించినట్లు సమాచారం. పోలీసుల కథనం తూప్రాన్ పోలీసుల వివరాల ప్రకారం, బాధిత మహిళ తల్లి ద్వారా హేమంత్ అలియాస్ నాజర్ అనే వ్యక్తి వారి కుటుంబానికి పరిచయమయ్యాడు. సుమారు ఆరు సంవత్సరాల పాటు అదే ఇంట్లో కుటుంబ సభ్యుడిగా ఉంటూ అందరి విశ్వాసాన్ని పొందాడు. అనంతరం కుటుంబ సభ్యుల సమక్షంలో బాధిత మహిళను వివాహం చేసుకున్నాడు. వివాహం తర్వాత అతనికి ఇతర మహిళలతో సంబంధాలు ఉన్నట్లు సూచించే ఫోన్ కాల్స్ రావడంతో దంపతుల మధ్య విభేదాలు తలెత్తినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం భర్త ఇంటిని విడిచి వెళ్లిపోయి, తనతో కలిసి నివసించడం లేదని బాధితురాలు ఆరోపించింది.బాధిత మహిళ ఫిర్యాదు మేరకు సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తూప్రాన్ పోలీసులు తెలిపారు. దర్యాప్తులో లభించే ఆధారాల ఆధారంగా తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.గ్రామంలో కలకలం గుప్తనిధుల పేరుతో మోసం, వివాహం పేరుతో వంచన, ఇప్పటికే రెండు పెళ్లిళ్లు జరిగాయనే ఆరోపణలు, గ్రామస్తులు నిందితుడిని పట్టుకుని పోలీసులకు అప్పగించడం వంటి పరిణామాలతో గుండ్రెడ్డిపల్లి గ్రామంలో ఈ ఘటన తీవ్ర సంచలనంగా మారింది. దర్యాప్తులో వాస్తవాలు వెలుగులోకి రావాల్సి ఉంది.

# సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి

రాయికల్.ఆగష్టు 03( మన నేషనలిస్ట్)

రాయికల్ సోమవారం నిర్వహించిన మండల సర్వ సభ్య సమావేశంలో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు వెంటనే పీఆర్సీ మరియు డీఏలు ఇచ్చి...హెల్త్ కార్డుల సమస్యలు పరిష్కరించాలని  పీఆర్ టీయూ రాయికల్ మండల శాఖ అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్యలు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమస్యలపై రాష్ట్ర, జిల్లా శాఖలు ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేయాలని మండల కార్యవర్గం కోరింది . ఈ కార్యక్రమంలో పీఆర్ టీయూ రాష్ట్ర కార్యదర్శులు గాజెంగి రాజేశం,లక్కడి రాజిరెడ్డి, జిల్లా కార్యదర్శి దొంతి సతీష్,మండల  అసోసియేట్ అధ్యక్షులు అభయ్ రాజ్, కార్యదర్శులు సిలివేరి రమేష్, ఉషకోల రాము పాల్గొన్నారు.

## షాద్ నగర్ మున్సిపల్ నూతన పద్మశాలి సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన వర్కల శ్రీనివాస్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి 3ఆగస్టు (మన నేషనలిస్ట్)

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపల్ లో ఆదివారం రోజున పద్మశాలి సంఘం నూతన అధ్యక్షుడిగా పద్మశాలి సంఘం సభ్యులు ఏకగ్రీవంగా వర్కల శ్రీనివాస్ ను ఎన్నుకోవడం జరిగింది, కార్యక్రమంలో పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు, సభ్యులు,సర్దార్ నగర్ మాజీ సర్పంచ్ మునగపాటి నర్సిములు తదితరులు పాల్గొని అధ్యక్షులకు, సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

# హైదరాబాద్‌లో రేపటి నుంచి బ్రిక్స్ అవినీతి నిరోధక కార్యాచరణ బృందం రెండో సమావేశం

హైదరాబాద్, ఆగస్టు 3. మన నేషనలిస్ట్ ప్రతినిధి:

బ్రిక్స్-2026కు భారత్ అధ్యక్షత వహిస్తున్న నేపథ్యంలో బ్రిక్స్ అవినీతి నిరోధక కార్యాచరణ బృందం (ఏసీడబ్ల్యూజీ) రెండో సమావేశం, ఆస్తుల రికవరీపై బ్రిక్స్ నిపుణుల నెట్‌వర్క్ రెండో సమావేశం ఆగస్టు 4, 5 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్నాయి. ఈ సమావేశాలకు కేంద్ర ప్రభుత్వ సిబ్బంది, శిక్షణ విభాగం (డీవోపీటీ) ఆతిథ్యం ఇస్తోంది. భారత్ అధ్యక్షతకు సంబంధించిన "స్థిరత్వం, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత కోసం నిర్మాణం" అనే ఇతివృత్తంతో ఈ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని డీవోపీటీ కార్యదర్శి రచనా షా ప్రారంభించనున్నారు. బ్రిక్స్ సభ్యదేశాల ప్రతినిధులతో పాటు సీనియర్ విధాన రూపకర్తలు, నిపుణులు, అవినీతి నిరోధక, న్యాయ అమలు సంస్థల ప్రతినిధులు సమావేశంలో పాల్గొననున్నారు. ఈ ఏడాది జూన్ 2, 3 తేదీల్లో వర్చువల్‌గా నిర్వహించిన తొలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై హైదరాబాద్ సమావేశంలో సమీక్ష జరగనుంది. ముఖ్యంగా ఆస్తుల రికవరీ, సరిహద్దులు దాటి జరిగే అవినీతిని అరికట్టడం, పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడం, అంత ర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేయడం వంటి అంశాలపై సభ్యదేశాలు చర్చించనున్నాయి. పరారీలో ఉన్న నేరస్తుల ఆచూకీ గుర్తింపు, అప్పగింత ప్రక్రియల్లో పరస్పర సహకారం, ఆస్తుల రికవరీ కోసం సమాచార మార్పిడి, ఫిన్‌టెక్, డిజిటల్ ఆస్తులు, అభివృద్ధి చెందుతున్న డిజిటల్ ఆర్థిక వ్యవస్థల వల్ల ఉత్పన్నమయ్యే అవినీతి ప్రమాదాలను ఎదుర్కొనే ఉత్తమ విధానాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించనున్నారు. ఆగస్టు 5న "ఆవిష్కరణ, సాంకేతిక ఆధారిత వ్యవస్థల ద్వారా నైతిక పరిపాలన" అంశంపై ప్రత్యేక అనుబంధ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇందులో డిజిటల్ ప్రభుత్వ కొనుగోళ్లు, పౌర భాగస్వామ్యం, పారదర్శకత, జవాబుదారీతనం, సాంకేతిక ఆధారిత పరిపాలనలో సభ్యదేశాల అనుభవాలను పంచుకోనున్నారు. బ్రిక్స్‌కు అధ్యక్షత వహిస్తున్న భారత్ ఆధ్వర్యంలో జరిగే చివరి ఏసీడబ్ల్యూజీ సమావేశం కావడంతో, ఈ ఏడాది సాధించిన పురోగతిని మరింత బలోపేతం చేయడంతో పాటు సభ్యదేశాల మధ్య అవినీతి నిరోధం, ఆస్తుల రికవరీ, సాంకేతిక ఆధారిత పరిపాలన రంగాల్లో దీర్ఘకాలిక సహకారానికి ఈ సమావేశం దోహదపడుతుందని అధికారులు భావిస్తున్నారు.

BRICS INDIA 2026

# బోనాల ఉత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

చేగుంట ఆగస్టు 3 ( మన నేషనలిస్ట్ రిపోర్ట్ )

చేగుంట మండలం కేంద్రంలో ఈనెల 8 నుంచి 10 వరకు నిర్వహించనున్న బోనాలు ఉత్సవాలు భాగంగా 10న జరిగే పలహార బండి ఊరేగింపు కార్యక్రమానికి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆహ్వానించారు, డిష్ రాజు ఆహ్వాన పత్రిక అందజేశారు, ప్రతి సంవత్సరం అమ్మవారికి ఫలహార బండి ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు, కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంచుకట్ల శ్రీనివాస్, రాజిరెడ్డి, గుండ్ల సంపత్ పాల్గొన్నారు.



## ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకుంటేనే యూరియా బుక్.. ఏవో హరి ప్రసాద్

చేగుంట ఆగస్టు 3 ( మన నేషనలిస్ట్ రిపోర్టర్

చేగుంట మండలంలో యూరియా కావాల్సిన రైతులు తప్పనిసరిగా రైతు నమోదు పూర్తి చేసుకొని యాప్ ద్వారా బుక్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ తెలిపారు, ఈనెల 4 న చేగుంట మండల కేంద్రంలో యూరియా అందుబాటులో ఉంటుందని చెప్పారు, యాప్ లో బుక్ చేసుకున్న రైతులకు మాత్రమే యూరియా పంపిణీ చేస్తామని వెల్లడించారు.

## బీరంగూడలో ఫ్యాన్సీ డ్రస్ పోటీలు -బాచ్‌పన్ ఏ.హెచ్.పి.ఎస్ ప్రైమరీ

అమీన్పూర్, ఆగష్టు 3 (మన నేషనలిస్ట్):

బీరంగూడలోని బాచ్‌పన్ ఏహెచ్‌పీఎస్ ప్రైమరీ పాఠశాలలో ఎల్‌కేజీ ఆపిల్, బనానా, చెర్రీ, గ్రేప్స్ తరగతుల విద్యార్థుల కోసం శుక్రవారం ఫ్యాన్సీ డ్రస్ పోటీలు నిర్వ హించారు. ప్రకృతి, పక్షులు--జంతు వులు, పండ్లు--కూరగాయలు, దేశ భక్తి నాయకులు అనే అంశాలపై చిన్నా రులు విభిన్న వేషధారణల్లో పాల్గొని ఆకట్టుకున్నారు. కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ సి.హెచ్. శ్రీనివాస్ రావు, ఆర్. శిరిషా రెడ్డి, ప్రిన్సిపాల్ లక్ష్మీ రాఘ వేంద్ర తో పాటు పెద్ద సంఖ్యలో తల్లి దండ్రులు హాజరయ్యారు. విద్యార్థుల ప్రతి భ ను అభి నందించిన వారు, ఇలాంటి సృజ నాత్మక కార్యక్రమాలు చిన్నా రుల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత, సంభాషణ నైపుణ్యాలు, వేదికపై ప్రదర్శన సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రుల ఉత్సాహభరితమైన భాగస్వామ్యంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.




## అమెరికాలో ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్, ఏటీఏ మహాసభల్లో పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే టీ. రామ్మోహన్ రెడ్డి

పరిగి (మన నేషనలిస్ట్, ప్రతినిధి) ఆగష్టు 03

అమెరికా పర్యటనలో భాగంగా ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్  సమావేశంతో పాటు బాల్టిమోర్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన 19వ అమెరికన్ తెలుగు సంఘం కాన్ఫరెన్స్, యూత్ కన్వెన్షన్ మహాసభల్లో పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి  భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, సహచర ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, ప్రవాస భారతీయులు, అమెరికాలోని తెలుగు సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్  సమావేశంలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, పెట్టుబడుల ఆకర్షణ, పారిశ్రామిక పురోగతి, యువతకు ఉపాధి అవకా శాల కల్పన, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రవాసులతో బంధాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరంపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే మా ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణను పెట్టుబడులు, పారిశ్రామిక అభివృద్ధి, ఐటీ, వ్యవసాయం, విద్య, నైపుణ్యాభివృద్ధి వంటి అన్ని రంగాల్లో దేశానికే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది అని పేర్కొన్నారు. అమెరికాలోని తెలుగు ప్రవాసులు తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం ద్వారా ఉపాధి అవకాశాల సృష్టికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహాసభలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు, తెలంగాణ అభివృద్ధి విజన్‌ను అంతర్జాతీయ స్థాయిలో చాటిచెప్పే వేదికగా నిలిచాయని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు.






## పరిగిలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు...

### అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

పరిగి (మన నేషనలిస్ట్, ప్రతినిధి) ఆగష్టు 03

పరిగి మున్సిపల్ లో సోమవారం పోచమ్మ తల్లి బోనాలు భక్తులు ఘనంగా నిర్వహించారు.  గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన తొట్టెల ఊరేగింపు కార్యక్రమం లో పాల్గొన్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అనంతరం పోచమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు,  నాయకులు,  గంగపుత్ర సంఘం ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






## పోచమ్మ తల్లీ బోనాల ఊరేగింపులో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు, కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి

పరిగి (మన నేషనలిస్ట్, ప్రతినిధి) ఆగష్టు 03

పరిగి పట్టణ కేంద్రంలో సోమవారం జరిగిన పోచమ్మ తల్లీ బోనాల పండుగ ఘనంగా జరిగింది. ఈ  సందర్భంగా గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన తొట్టెలో ఊరేగింపు కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు,కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. పరిగి నియోజకవర్గంలోని ప్రజలు ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మ వారి దీవెనలు అందరిపై ఉండాలని అమ్మ వారికి ఆయన ప్రత్యేక పూజలు చేశారు



## ఉపాధ్యాయులకు అటెండెన్స్ సర్టిఫికెట్స్ అందజేసిన పరిగి తహసీల్దారు వెంకటేశ్వరి

పరిగి (మన నేషనలిస్ట్, ప్రతినిధి) ఆగష్టు 03

జనాభా లెక్కలు-2027 మొదటి దశలో హెచ్ఏల్వో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సోమవారం పరిగి తహసీల్దారు వెంకటేశ్వరి అటెండెన్స్ సర్టిఫికెట్స్ అందజేశారు. ఉపాధ్యాయులకు చెల్లించవలసిన రెమ్యూనరేషన్ అమౌంట్, త్వరలో వారి వారి బ్యాంక్ అకౌంట్ లో జమ చేస్తామని తహసీల్దారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు పరిగి మండల అధ్యక్షులు డి. బుగ్గయ్య, గౌరవ అధ్య క్షులు ఎండి ఉస్మాన్ అలీ, ప్రధాన కార్యదర్శి వి రాకేష్ , ఫీల్డ్ ట్రైనర్ రాజేష్ రాథోడ్ , పి ఆర్ టి యు కార్యవర్గ సభ్యులు జైపాల్ రెడ్డి, ఎన్  నర్సింలు, కె శ్రీనివాస్ , భీమయ్య , ఆర్ శ్రీనివాస్ , పాల్గొన్నారు.



# క్రేజీ క్రూ షోటోకాన్ కరాటే అకాడమీ విద్యార్థుల అద్భుత ప్రతిభ

**అమీన్‌పూర్/ మన నేషనలిస్ట్ :**

అమీన్‌పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని బీరంగూడ కేంద్రంగా పనిచేస్తున్న క్రేజీ క్రూ షోటోకాన్ కరాటే అకాడమీ విద్యార్థులు హైదరాబాద్‌లోని చంపాపేట్ లక్ష్మీ గార్డెన్స్‌లో 2026 ఆగస్టు 1 మరియు 2 తేదీలలో నిర్వహించిన "2వ అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ – 2026" పోటీలలో మాస్టర్ జి. సంతోష్ రెడ్డి మార్గదర్శకత్వంలో అద్భుతమైన ప్రతిభను కనబరిచారు.మన అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ నైపుణ్యం, క్రమశిక్షణ మరియు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించి భారీ సంఖ్యలో పతకాలను కైవసం చేసుకున్నారు. స్వర్ణ పతక విజేతలు పెషిక, రేవంశ్, క్రిశాంక్,కీర్తి, సంజీత్ (2 స్వర్ణ పతకాలు), దేదీప్య,సమీక్ష, హర్షిత రెడ్డి, శ్రీయాంశ్. రజత పతక విజేతలు తేజ, నాగ సౌర్య, లియాంశ్,శివాంశ్ రెడ్డి, సుధా శ్రీ, శ్రీవల్లి, రామ్ చరణ్, లోహితాశ్,సృష్టి. కాంస్య పతక విజేతలు ప్రణిత, నిక్షయ్,లిఖిల్, మాన్య, అవ్యుక్త్ , తన్విత, దేదీప్య, నితీశ్, రేవంశ్, యశ్విక, చైతన్ సాయి, చైతన్ రిత్విక్, లిఖిత. వెపన్ కటా పతక విజేతలు స్వర్ణం పెషిక, రజతం లిఖిత, కాంస్యం సమీక్ష. ఈ సందర్భంగా అకాడమీ ఫౌండర్ మరియు డైరెక్టర్ మాస్టర్ జి. సంతోష్ రెడ్డి మాట్లాడుతూ... మన అమీన్‌పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని బీరంగూడ ప్రాంతం నుండి అంతర్జాతీయ స్థాయికి వెళ్లిన మన అకాడమీ విద్యార్థులు ఈ పోటీలలో చూపిన ప్రతిభ నిజంగా గర్వకారణం. పతకాలు సాధించిన ప్రతి ఒక్క విద్యార్థి తమ కఠోర శ్రమ, పట్టుదల ఏంటో నిరూపించారు. కేవలం గెలవడమే కాకుండా, పిల్లలు ప్రదర్శించిన ఆత్మరక్షణ నైపుణ్యాలు మరియు క్రీడాస్ఫూర్తి అభినందనీయం. ఈ విజయాల వెనుక పిల్లల కష్టంతో పాటు, వారిని నిరంతరం వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రుల పాత్ర ఎంతో ఉంది. వారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాను. మన బీరంగూడ అకాడమీ నుంచి భవిష్యత్తులో జాతీయ మరియు అంతర్జాతీయ వేదికలపై మరిన్ని పతకాలు సాధించేలా విద్యార్థులను మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుతాము. మన పిల్లలందరూ ఇదే ఉత్సాహంతో మరిన్ని శిక్షణలు తీసుకుంటూ, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. మన ప్రాంతానికి, అకాడమీకి పేరు ప్రఖ్యాతులు తెచ్చిన పతక విజేతలందరికీ మరియు వారిని వెన్నుదన్నుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక అభినందనలు.






## ఉద్యోగ విరమణ చేసిన తెలుగు ఉపాధ్యాయుడు పాలేపల్లి వెంకటయ్యకు ఘన సన్మానం

**దోమ, మన నేషనలిస్ట్ ప్రతినిధి, ఆగస్టు 3:**

దోమ మండలంలోని మోత్కూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యా యులుగా సేవలందించి ఉద్యోగ విరమణ పొందిన పాలేపల్లి వెంకటయ్య అభి నందన సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కేవిఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ , వెంకటయ్య దంపతులను శాలువాతో సన్మానించి ఘనంగా అభినందించారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, విద్యార్థుల విద్యాభివృద్ధికి పాలేపల్లి వెంకటయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన పదవీ విరమణ అనంతరం కూడా సమాజ సేవలో చురుకుగా పాల్గొంటూ ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, లింగయ్య, విద్యార్థులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొని వెంకటయ్య దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.




## జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు సకాలంలో అనుమతులు ఇవ్వాలి - కలెక్టర్ అనురాగ్ జయంతి

**మన నేషనలిస్ట్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్ట్ 03**

యాదాద్రి భువనగిరి జిల్లా సోమవారం కలెక్టర్ కార్యాలయంలో మినీ మీటింగ్ హాల్ లో టీయస్ ఐ ఐపాస్ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హెచ్ఎండిఏ, పీసీబీ అధికారులు పెండింగ్ లో ఉన్న వాటిని వెంటనే క్లియర్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.డిఐపిసి.లో భాగంగా 7 మంది యస్. టి లబ్ధిదారులకు రాయితీ,నాలుగు పరిశ్రమలకు సంబంధించి రా మెటీరియల్ మంజూరీ కి ఆమోదించడం జరిగింది. 7 మంది ఎస్టీ లబ్దిదారులకు దాదాపు 17.5 లక్షల రాయితీ మంజూరీ కమిటీ సభ్యుల తో చర్చించి అమోదించడం జరిగిందని తెలిపారు.ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ రవీందర్, ట్రాన్స్పోర్ట్ అధికారి నరేష్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఆపదలో అండగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మృతుల కుటుంబాలకు రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం

పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పలు గ్రామాల బాధిత కుటుంబాలకు చేయూత

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ ఆగస్టు 3**

తిరుమలాయపాలెం: పేదల కష్టసుఖాల్లో తోడుగా నిలుస్తూ తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరోసారి తన మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. మంత్రి సూచన మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందిన వ్యక్తుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు, బాలాజీ నగర్ తండా, తెట్టెలపాడు, కేశవాపురం, దమ్మాయిగూడెం తదితర గ్రామాలకు చెందిన మృతుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.10,000 చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమం ద్వారా బాధిత కుటుంబాలకు ఆపద్బాంధవుడిగా నిలిచిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సేవాభావాన్ని స్థానికులు అభినందించారు. ఈ సందర్భంగా పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ మాట్లాడుతూ, "మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించే నాయకుడు. ఆపదలో ఉన్న కుటుంబాలకు వెంటనే స్పందించి చేయూత అందించడం ఆయన సేవా తత్వానికి నిదర్శనం. పేదల సంక్షేమమే లక్ష్యంగా ఆయన నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తున్నారు" అని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లో విశేష ఆదరణ పొందుతున్నాయని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెందరికో ధైర్యాన్ని, భరోసాను కల్పిస్తున్నాయని స్థానికులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొప్పుల అశోక్ మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్ మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పొంగులేటి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## పిచ్చి మొక్కలు తొలగించిన సర్పంచ్

**చేగుంట ఆగస్టు 3 ( మన నేషనలిస్ట్ రిపోర్టర్ )**

చేగుంట మండలం పోలంపల్లి గ్రామంలో వర్షాలతో పెరిగి న పిచ్చి మొక్కలను తొలగించినట్లు సర్పంచ్ కొండి రాజలక్ష్మి స్వామి తెలిపారు మురుగు కాలువల పక్కన పెరిగిన మొక్కలను తొలగిస్తూ ప్రత్యేక పరిశుద్ధ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. తడి, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని ఇండ్ల వద్ద నీరు నిలువ లేకుండా చూసుకోవాలని అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వ్యర్ధాలు పాత కుండలను తొలగించాలని సూచించారు





## ఫుట్‌పాత్‌ల ఆక్రమణలు తొలగించాలి

- చండూరు మున్సిపల్ కమిషనర్ హెచ్చరిక

**మన నేషనలిస్ట్ చండూరు మండలం ఆగస్టు 3**



నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రహదారుల వెంట ఉన్న షాపులు,నివాస గృహాల యజమానులు ఫుట్‌పాత్‌లపై నిర్మించిన మెట్లు,రేకుల షెడ్లు, ర్యాంపులు,అలాగే ఇతర తాత్కాలిక,శాశ్వత ఆక్రమణలను వెంటనే స్వచ్ఛందంగా తొలగించాలని మున్సిపల్ కమిషనర్ ఎల్.మల్లేశం సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.పాదచారుల సౌకర్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని ఫుట్‌పాత్‌లను ఏర్పాటు చేశామని, వాటిపై ఎలాంటి ఆక్రమణలు ఉండకూడదని తెలిపారు. ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగించే విధంగా ఉన్న అన్ని ఆక్రమణలను సంబంధిత షాపులు,ఇండ్ల యజమానులు ఏడు రోజులలోపు తొలగించి మున్సిపాలిటీకి సహకరించాలని కోరారు.నిర్దేశించిన గడువులోగా ఆక్రమణలు తొలగించని పక్షంలో మున్సిపాలిటీ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వాటిని తొలగిస్తుందని కమిషనర్ హెచ్చరించారు. ఈ ప్రక్రియకు అయ్యే ఖర్చుతో పాటు మున్సిపల్ నిబంధనల ప్రకారం వర్తించే జరిమానాలను సంబంధిత యజమానుల నుంచే వసూలు చేయనున్నట్లు స్పష్టం చేశారు.

## ఐక్యతకు నిదర్శనం పులిపాటి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్

- అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ పులిపాటి ప్రసాద్..
- పులిపాటి నగర్ లో ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ ఆగస్టు 03**




ఐక్యత, ఆప్యాయతలకు నిదర్శనం పులిపాటి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అని అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు , పులిపాటి విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్ పులిపాటి ప్రసాద్ అన్నారు. ఆదివారం రాత్రి తన నివాస ఆవరణలో జరిగిన స్నేహితుల దినోత్సవ వేడుకలు అంబరా నంటాయి. ఈ సందర్భంగా డాక్టర్ పులిపాటి ప్రసాద్ మాట్లాడుతూ... మీ అందరి ఆదరభిమానాలు ఉన్నంత వరకు ఆప్యాయత అనురాగాలతో పులిపాటి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అభివృద్ధిలో ముందంజలో ఉందని ఆయన అన్నారు. వేదికలు ఏమైనప్పటికీ మీరు చూపుతున్న ప్రేమాభిమానాలు వెలకట్ట లేనివని, అందుకే ఫ్రెండ్షిప్ డే గా పరిగణించ బడుతుందనీ ఆయన అన్నారు. భవిష్యత్ లో పట్ట బదులు ఎమ్మెల్సీ అంశంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అంశంలో అందరి విజ్ఞప్తి మేరకు తాను పోటీ చేసేందుకు నిర్ణయం ఆనాడు తీసుకుంటానని ప్రస్తుతం తన విద్యాసంస్థలతో లక్షలాదిమంది విద్యార్థులకు ఉన్నత విద్యార్థులుగా తీర్చి దిద్దడం జరిగిందని, రాబోవు రోజుల్లో ప్రజాసేవకు అంకితమవుతానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పట్నాయక్ వెంకటేశ్వరరావు, మాధవ రావు, శ్రీనివాసరావు, పవన్, వీరభద్రం, అనంతరెడ్డి, అడ్వకేట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దిలీప్ చౌదరి, యోగేష్, ఖమ్మం పౌరసమితి జనరల్ సెక్రటరీ ఖాసీం, కార్యదర్శి బుగ్గవరపు సతీష్, గోళ్లరాధా కృష్ణ మూర్తి, , గుమ్మడవెల్లి శ్రీను, వరప్రసాద్, వీరభద్రం, బుర్ల పుల్లారావు, కొల్లా రామారావు, మజీద్, ఎండి హకీమ్, హబీబ్, మంత్రి ప్రగడ జగన్మోహన్రావు, బద్రునాయక్, ఉపేందర్, ప్రవీణ్ , కృష్ణ ,పురుషోత్తం, కాజా. వెంకటేశ్వరరావు, మాసెట్టి. ప్రసాద్, ఉష, సీనియర్ జర్నలిస్టులు షేక్ జానిపాషా, టివిస్ చక్రవర్తి, భద్రం, తదితరులు పాల్గొన్నారు.

## ఆదమరిచి వెళ్తే ఆసుపత్రికి

**చేగుంట ఆగస్టు 3 ( మన నేషనలిస్ట్ రిపోర్టర్ )**

ముందు మలుపు అక్కడ వంతెన దానికి ఇరువైపులా లేని సైడ్ వాల్ ఇది చేగుంట మండలం బి కొండాపూర్ చెరువు పై నిర్మించిన వంతెన పరిస్థితి ఇరువైపులా రక్షణ ఏర్పాట్లు చేరుకోవడంతో ఏమాత్రం ఆదమర్చి వెళితే నీటిలో పడిపోవడం ఖాయం చేగుంట బోనాలు నుంచి వాహనదారులు రాకపోకలు సాగిస్తూ ఉంటారు. రాత్రి వేళలో మరి ప్రమాదకరంగా ఉంది ఇటీవల పరుగులు ఇందులో పడిపోయి గాయపడ్డారు ఇకనైనా ఆర్ అండ్ బి అధికారులు సగం చర్యలు చేపట్టాలని ప్రజలు వాహనదారులు కోరుతున్నారు



## పోరాటాల పురిటి గడ్డ తెలంగాణ

తెలంగాణ ఆడబిడ్డ కల్వకుంట్ల కవిత నాయకత్వం వర్ధిల్లాలి

భద్రాచలం పట్టణంలో కనగాల చైతన్య ఆధ్వర్యంలో ఏడు కుటుంబాలు చేరిక

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో**

**మన నేషనలిస్ట్ ఆగస్టు 03.**






భద్రాచలం సామజిక తెలంగాణ సాధనకు ఆమె చేస్తున్న పోరాటాలకు మద్దతుగా, భద్రాచలం పట్టణం లోని ఏడు కుటుంబాలు తెలంగాణ రక్షణ సేన పార్టీ లో టి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కనగాల చైతన్య సమక్షంలో పార్టీ లో చేరటం జరిగింది, చైతన్య పార్టీ కండువాలు కప్పి సాధరం గా పార్టీ లోకి ఆహ్వానించారు, ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ మహిళలు, యువత ఐక్యత తో కవిత చేసే ఈ పోరాటాలకి మద్దతుగా నిలవాలి అని, తద్వారా మనం కలల కన్న సామజిక తెలంగాణ ని సాధించుకోగలం అని, మహిళలు కు కవితక్క ఎప్పుడు అండగా ఉంటారు అని, తెలంగాణ రక్షణ సేన కూడా అండగా ఉంటుంది అని తెలిపారు

# అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలి

## - జిల్లా కలెక్టర్ కి టీజేఏ ఖమ్మం జిల్లా కమిటీ వినతి

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ ఆగస్టు 3**

అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించాలని తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ) ఖమ్మం జిల్లా అధ్యక్షులు జి నాగ స్వామి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.కు వినతిపత్రం అంద చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.టీజేఏ జిల్లా అధ్యక్షులు నాగస్వామి మాట్లాడుతూ సమాజానికి సమాచారాన్ని అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులకు సొంత ఇంటి కల నెరవేరేలా ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు వివక్ష లేకుండా ఇళ్ల స్థలాలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.గత రెండు దశాబ్దాలుగా (20 ఏళ్లుగా) పరిష్కారానికి నోచుకోకుండా పెండింగ్‌లో ఉన్న అర్హులైన జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టీ జె ఏ) డిమాండ్ చేసింది. ఈ మేరకు అర్హులైన ప్రతి విలేకరికీ తక్షణమే ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. పెరుగుతున్న ధరల కాలంలో జర్నలిస్టులు ఇండ్ల అద్దెలు కట్టలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని టీ జె ఎ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు దశాబ్దాలుగా ఇళ్ల స్థలాల కోసం పోరాటం చేస్తున్నప్పటికీ జర్నలిస్టుల నిరీక్షణ ఇంకా కొనసాగుతూనే ఉందని పేర్కొన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ పారదర్శకంగా ఇళ్ల స్థలాలు కేటాయించి వారి కుటుంబాలకు నివాస ధీమా కల్పించాలని టిజేఏ ప్రతినిధులు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని జిల్లా యంత్రాంగాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో టీజేఏ జిల్లా గౌరవ అధ్యక్షులు కొమ్మమూరు మణికుమార్ జిల్లా అధ్యక్షుడు జి. నాగస్వామి జిల్లా కార్యదర్శి మత్తి రామకృష్ణ జిల్లా నాయకులు సయ్యద్ ఖాసీం వాసం రాజేంద్ర ప్రసాద్ రాము రమేష్ సతీష్ సిహెచ్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# రిటైర్డ్ ఉద్యోగులకు ఆరోగ్య సలహాలు

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ ఆగస్టు 3**




సోమవారం టీఎస్ఆర్జిఎ ఖమ్మం జిల్లా ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గెట్ టు గెదర్ సమావేశం మరియు పెన్షనర్ల సామూహిక జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ రక్ష హాస్పిటల్ అధినేత, భారతీయ జనతా పార్టీ తెలంగాణ కార్యవర్గ సభ్యులు గోంగూర వెంకటేశ్వర్లు , శ్రీ రక్ష హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. షేక్ ఏడుకొండలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగులకు ఆరోగ్య పరిరక్షణ, వృద్ధాప్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ విలువైన సూచనలు అందించారు. అనంతరం పెన్షనర్ల సామూహిక జన్మదిన వేడుకల్లో పాల్గొని వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, ఆరోగ్యంగా ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శ్రీ రక్ష హాస్పిటల్ సిబ్బంది గజ్జెల శ్రీనివాస్ , గంజర్ల శ్రీకాంత్ , అరుణ్ కుమార్ , మణికాంత్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# సేవా మార్గంలో క్రీ“ శే“ గొట్టం మల్లయ్య కుటుంబం

## - విద్యార్థులకు వసతులు - దివ్యాంగులకు అన్నదానం

**సుల్తానాబాద్ ఆగస్టు-03 మన నేషనలిస్ట్**

క్రీ“శే“గొట్టం మల్లయ్య జయంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు సోమవారం సుల్తానాబాద్ పట్టణంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలోని తొమ్మిదవ వార్డులో ఉన్న అంగన్ వాడీ కేంద్రానికి ఒక సీలింగ్ ఫ్యాన్ ను బహుకరించారు. అలాగే దర్గా వీధిలోని ఉర్దూ పాఠశాలకు రెండు సీలింగ్ ఫ్యాన్లు, రెండు ట్యూబ్ లైట్లను అందజేశారు.అనంతరం సుల్తానాబాద్ పట్టణంలోని మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో ఒక పూట మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేసి, దివ్యాంగులకు ప్రేమతో భోజనం వడ్డించారు.తొమ్మిదో వార్డు మాజీ కౌన్సిలర్, కో-ఆప్షన్ మెంబర్ క్రి“ శే“ గొట్టం మల్లయ్య సేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ సమాజ సేవే లక్ష్యంగా ఈ కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని పలువురు కొనియాడారు.ఈ సేవా కార్యక్రమాల్లో కుటుంబ సభ్యులు, స్థానిక ప్రముఖులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.



# వేణుకుమార్ కుటుంబానికి నామ ట్రస్ట్ ద్వారా రూ.50 వేల ఆర్థిక సాయం

## దయచేసి నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడొద్దు

## - మాజీ ఎంపీ నామ విజ్ఞప్తి

### బాధిత కుటుంబాన్ని ఆదుకున్న మాజీ ఎంపీ నామను అభినందించిన యువత

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ ఆగస్టు 3**

రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్స్ నోటిఫికేషన్లు విడుదల చేయడం లేదని ఆవేదనతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ముదిగొండ మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన నిరుద్యోగ యువకుడు జీ. వేణుకుమార్ ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో ఆదివారం బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాత మధుసూదన్, జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు ఆస్పత్రికి వెళ్లి వేణుకుమార్‌ను పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన విషయం తెలిసిందే. పరామర్శ సందర్భంగా వేణుకుమార్ కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న నామ చలించి పోయి తన నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ ద్వారా రూ.50 వేల రూపాయలు సోమవారం మధిర నియోజకవర్గ ఇన్‌చార్జి లింగాల కమల్‌రాజు, మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, ట్రస్ట్ ప్రతినిధి కనకమేడల సత్యనారాయణ చేతుల మీదుగా వేణుకుమార్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆదివారం వేణుకుమార్ నాయనమ్మకు ధైర్యం చెబుతూ “నేను అండగా ఉంటాను“ అని భరోసా ఇచ్చిన నామ, చెప్పిన మాటను నిలబెట్టుకుంటూ పరామర్శించిన మరుసటి రోజే ఆర్థిక సాయం అందించడం విశేషం. క్లిష్ట సమయంలో నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ బాధిత కుటుంబానికి అండగా నిలిచింది. నిరుద్యోగుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ఉంటుందని నామ పేర్కొన్నారు. సమస్యలకు ఆత్మహత్య పరిష్కారం కాదని, నిరుద్యోగ యువత ధైర్యంగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆత్మహత్యలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు. ఆపద సమయంలో అండగా నిలిచి వెంటనే ఆర్థిక సహాయం అందించిన నామాకు వేణుకుమార్ కుటుంబ సభ్యులు, నిరుద్యోగ యువత కృతజ్ఞతలు తెలిపారు.

**వేణుకుమార్ ఒక్కడి సమస్య కాదు..**

**లక్షలాది నిరుద్యోగుల ఆవేదన:**

**కమల్‌రాజు**

ఈ సందర్భంగా కమల్‌రాజు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను నమ్మించి



మోసం చేస్తోందని విమర్శించారు. 31 నెలల పాలనలో ఇచ్చిన హామీల్లో ఒక్కదానినీ పూర్తిగా అమలు చేయలేదని ఆరోపిం చారు. వేణుకుమార్ ఆత్మహ త్యాయత్నం నిరుద్యోగుల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమని, నిరు ద్యోగులు పడుతున్న వేదనకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వేణుకుమార్ కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు వారి నామా ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయాన్ని అందజేసినట్లు తెలిపారు. కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాకుండా, వేణుకుమార్ కోలుకున్న అనంతరం అతనికి అవసరమైన కోచింగ్‌తో పాటు ఇతర అవసరాల్లోనూ బీఆర్ఎస్ పార్టీ పూర్తి సహకారం అంది స్తుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి నిరుద్యోగుల సమ స్యలను పరిష్కరించాలని, తక్షణమే గ్రూప్స్‌తో పాటు పెండింగ్‌లో ఉన్న ఉద్యోగ నోటి ఫికేషన్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇది కేవలం వేణు కుమార్ ఒక్కరి సమస్య కాదని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది నిరు ద్యోగుల సమస్య అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోరంపూడి ప్రసాద్‌రావు, గద్దం వెంకటేశ్వర్లు, వాకదాని కోటే శ్వరరావు, పెనుగొండ కొండలు, నామ వ్యక్తిగత కార్యదర్శి నాగరాజు, బీఆర్ఎస్ యువ జన నాయకులు రేగళ్ల కృష్ణప్రసాద్, పగడాల రవికుమార్, షారుఖ్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వేణుకుమార్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

# పెద్ద తూప్రా తండా రోడ్డును వెంటనే పునర్ నిర్మించాలి

## జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు చిటికెల వెంకటయ్య డిమాండ్

**శంషాబాద్. ఆగస్టు 3. మన నేషనలిస్ట్.**



శంషాబాద్ మండలంలోని పెద్ద తూప్రా తండా కు వెళ్లే రహదారిని వెంటనే పునర్ నిర్మించాలని పెద్ద తూప్రా గ్రామ మాజీ సర్పంచ్ రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షుడు చిటికెల వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అమీర్పేట్ తిమ్మాపూర్ రోడ్డు నుండి పెద్ద తూప్రా తండా వెళ్లే రోడ్డును దాదాపు 20 సంవత్సరాల క్రితం నిర్మించాలని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టి గిరిజనులకు అనునిత్యం కలుగుతున్న ఇబ్బందులను తొలగించాలని కోరారు. జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి జోక్యం చేసుకొని గిరిజన తండాకు ప్రత్యేక నిధులు కేటాయించి రోడ్డు నిర్మాణం యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలని చిటికెల వెంకటయ్య కోరారు. ఈ తండా నుండి ప్రతిరోజు అనేకమంది విద్యార్థులు వివిధ గ్రామాల్లోని పాఠశాలలకు వెళ్లడంతో పాటు రైతులు సామాన్య ప్రజలు ప్రయాణిస్తుంటారని తెలిపారు. అడుగడుగునా గుంటలు పడిన ఈ రోడ్డుపై ప్రయాణించడం తీవ్ర ఇబ్బందిగా మారిందని ద్విచక్ర వాహనాలు నడిపేవారు తరచుగా ప్రమాద గురవుతున్నారని చిటికెల వెంకట ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే రోడ్డును నిర్మించని పక్షంలో జాతీయ రహదారిని దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు.

# శ్రీనగర్ కాలనీ గ్రామపంచాయతీలో 12వ వార్డులో మతసామరస్యం వెల్లువిరిసిన బోనాలు

## శ్రీ శ్రీ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల మహోత్సవం

## పాల్గొన్న ముస్లిం సోదరులు బోనం ఎత్తుకున్న ఖదీర్ పాషా రషీక్ పాషా

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో మన నేషనలిస్ట్ ఆగస్టు 03.**

తెలంగాణ రాష్ట్రంలో పండుగ అంటేనే మతసామరస్యానికి ప్రత్యేకగా నిలుస్తాయి అనేది శ్రీనగర్ గ్రామపంచాయతీ 12 వార్డులు జరిగిన శ్రీ శ్రీ శ్రీ మహంకాళి అమ్మవారి బోనాల జాతర నిదర్శనంగా నిలిచింది. వెళ్లి విరిసిన మతసామరస్యానికి ప్రతీకగా ముస్లిం సోదరులైన ఖదీర్ పాషా రషీక్ భాష బోనం ఎత్తుకొని బోనాల జాతరకి వన్నెతెచ్చారు. ఇది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండలం శ్రీనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని 12 వార్డులో నిర్వహించిన బోనాలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా 12వ వార్డు సభ్యులు ఖదీర్ పాషా రషిక్ పాషలు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనం సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన మహంకాళి బోనాల జాతరలో పాల్గొని భక్తులతో కలిసి అమ్మవారి ఆశీస్సులు పొందారు అమ్మవారి కటాక్షం ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రతి కుటుంబం సుఖ సంతోషాల తో ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ ఈ పవిత్ర బోనాల పండుగను ఘనంగా నిర్వహించిన నిర్వాహక కమిటీ సభ్యులకు మరియు భక్తులకు శ్రీనగర్ కాలనీ వాసులకు పిల్లలకు పెద్దలకు నా మనస్ఫూర్తిగా హృదయపూర్వక అభినందనలు అని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ పెద్దలు పిల్లలు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ యొక్క కార్యక్రమంలో పంచాయతీ పెద్దలు భక్తులు రాజకీయ నేతలు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రాల్లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

**మన నేషనలిస్ట్ చండూరు మండలం ఆగస్టు 3**



నల్గొండ జిల్లా నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీ పరిధిలోని అంగన్వాడీ 1, 2, 6 కేంద్రాలలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆగస్టు 1నుండి 7వ తేదీ వరకు ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా తల్లిపాలు శిశువుల మనుగడ,పోషణ, ఆరోగ్యం,సమగ్ర అభివృద్ధికి అత్యంత కీలకమని వివరించారు.పుట్టిన శిశువుకు మొదటి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే అందించాలని, శిశువుకు అవసరమైన అన్ని పోషకాలు, రోగనిరోధక శక్తి తల్లిపాల ద్వారానే లభిస్తాయని తెలిపారు.అలాగే పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించడం వల్ల శిశువుల మనుగడ,రోగనిరోధక శక్తి పెంపొందడంతో పాటు విజయవంతమైన తల్లిపాల ప్రారంభానికి ఎంతో దోహదపడుతుందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ లావణ్య కుమారి, అంగన్వాడీ టీచర్లు సునీత, కేదారి,జగదీశ్వరి ఆయాలు సంధ్య,సరస్వతి,గర్భిణీలు, బాలింతలు,చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

# యూరియా కొరత రైతులకు శాపం

## యాప్ పంపిణీ విధానంతో మరిన్ని కష్టాలు

**మన నేషనలిస్ట్ చండూరు/ చౌటుప్పల్ ఆగస్టు 3**

యాదాద్రి భువనగిరి జిల్లాలో యూరియా కొరత, యాప్ ఆధారిత పంపిణీ విధానంపై రైతుల సమస్యలు తీవ్రంగా మారాయని బీఎస్పీ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు వెంటనే యూరియా అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ ఆర్డీఓకు వినతిపత్రం సమర్పించారు.యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో బహుజన్ సమాజ్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి ఐతరాజు అభయేందర్ నేతృత్వంలో యూరియా సమస్యపై నిరసన వ్యక్తం చేశారు. బి ఎస్ పి పార్టీ నాయకులు చౌటుప్పల్ ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఐతరాజు అభయేందర్... వరి,పత్తి,మొక్కజొన్నతో పాటు ఇతర పంటలకు ప్రస్తుతం అత్యవసరంగా యూరియా అవసరమైన సమయంలో రైతులు ఎరువుల కోసం దుకాణాల చుట్టూ తిరుగుతున్నా సరిపడా నిల్వలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. యాప్ ద్వారా మాత్రమే యూరియా బుకింగ్ తప్పనిసరి చేయడంతో సాంకేతిక పరిజ్ఞానం లేని రైతులు,వృద్ధులు, నిరక్షరాస్యులు,చిన్న, సన్నకారు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.యాప్‌తో పాటు ఆఫ్‌లైన్ విధానంలో కూడా యూరియా పంపిణీ చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.అలాగే జిల్లాలో బ్లాక్ మార్కెటింగ్,అక్రమ నిల్వలు,అధిక ధరలకు విక్రయాలపై ప్రత్యేక విజిలెన్స్ బృందాలతో తనిఖీలు నిర్వహించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రతి ఎరువుల దుకాణంలో తగినంత యూరియా నిల్వలు ఉంచడంతో పాటు, రైతులు గంటల తరబడి క్యూల్లో నిలబడకుండా టోకెన్ విధానం లేదా గ్రామాల వారీగా పంపిణీ చేపట్టాలని సూచించారు.ప్రతి మండలానికి అవసరమైన మేర అదనపు యూరియా నిల్వలను వెంటనే కేటాయించాలని, వ్యవసాయ,రెవెన్యూ శాఖలు సమన్వయంతో ప్రత్యేక నియంత్రణ కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. యూరియా నిల్వలు, పంపిణీ వివరాలను ప్రతిరోజూ పారదర్శకంగా ప్రకటించాలని,ప్రతి అర్హ రైతుకు సకాలంలో ఎరువులు అందేలా ప్రభుత్వం అత్యవసర చర్యలు చేపట్టాలని బీఎస్పీ నాయకులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా కార్యదర్శి కత్తుల పరమేష్,నియోజకవర్గ ఇన్‌చార్జి బొట్ట శివ, నియోజకవర్గ అధ్యక్షుడు తగరం శుభాష్ చంద్రబోస్, కోశాధికారి మాధ రమేష్, నారాయణపురం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల గిరి, సీనియర్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.



# నిరుద్యోగుల పాలిట శాపంగా మారిన కాంగ్రెస్ సర్కార్

- ఖమ్మంలో భగ్గుమన్న కమలనాథులు.
- ఆసుపత్రిలో నిరుద్యోగి వేణుకు బీజేపీ పరామర్శ.
- రేవంత్ ప్రభుత్వంపై ఎన్.గౌతమ్ రావు, గణేష్ కుందే తీవ్ర ధ్వజం.
- జాబ్ క్యాలెండర్ ఏదీ.. నిరుద్యోగ భృతి ఏదీ?
- కాంగ్రెస్ దగాపై ఖమ్మం జెడ్పీ సెంటర్లో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం.
- కమీషన్ల కోసం అర్రులు చాస్తున్న మంత్రులు.
- యువత ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా?
- నిరుద్యోగుల పక్షాన అలుపెరగని పోరాటం చేస్తామన్న బీజేపీ

**ఖమ్మం, బ్యూరో మన నేషనలిస్ట్ ఆగస్టు 03.**

తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన యువత, నేడు స్వరాష్ట్రంలోనూ ఉద్యోగాల కోసం రోడ్డెక్కాల్సిన దుస్థితి నెలకొంది. అధికారంలోకి వస్తే యువత తలరాతలు మారుస్తామని, ఏటా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. అధికార పీఠం ఎక్కాక నిరుద్యోగులను పూర్తిగా గాలికొదిలేసింది. ఉద్యోగ నోటిఫికేషన్లు లేక, ఇచ్చిన హామీలు అమలు కాక తీవ్ర నైరాశ్యంలో కూరుకుపోతున్న యువత ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. రాష్ట్రంలో నెలకొన్న ఈ దయనీయ పరిస్థితులపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తీవ్ర స్థాయిలో రణభేరి మోగించింది. సోమవారం ఖమ్మం నగరంలో పర్యటించిన బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. గౌతమ్ రావు, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ కుందే, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు తదితరులు ప్రభుత్వ మొండి వైఖరిని తీవ్రంగా ఎండగట్టారు. ఆత్మహత్యాయత్నం చేసి ఆసుపత్రి పాలైన నిరుద్యోగ యువకుడిని పరామర్శించిన అనంతరం, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలకు నిరసనగా ఖమ్మం నడిబొడ్డున భారీ ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. అధికారంలోకి రాకముందు నిరుద్యోగుల పక్షాన మొసలి కన్నీరు కార్చిన కాంగ్రెస్ పార్టీ, నేడు పాలకుల హోదాలో యువత ఉసురు తీస్తోందని బీజేపీ రాష్ట్ర నాయకత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఖమ్మం నగరంలోని ప్రశాంత్ ఆసుపత్రిలో ఆత్మహత్యాయత్నం చేసి చికిత్స పొందుతున్న నిరుద్యోగ యువకుడు గడ్డం వేణును సోమవారం బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. గౌతమ్ రావు, యువమోర్చా (బీజేవైఎం) రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ కుందే, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావులతో కూడిన బృందం స్వయంగా వెళ్లి పరామర్శించింది. ఆసుపత్రి బెడ్ పై తీవ్ర మనస్థాపంతో కన్నీరు పెట్టుకున్న వేణును చూసి నాయకులు చలించిపోయారు. ప్రాణాలు తీసుకోవడం ఏ సమస్యకూ పరిష్కారం కాదని, యువత ఎవరూ అధైర్యపడవద్దని వారు ధైర్యం చెప్పారు. నిరుద్యోగుల పక్షాన అండగా నిలబడి, ప్రభుత్వం మెడలు వంచైనా ఉద్యోగాలు సాధించే బాధ్యత బీజేపీ తీసుకుంటుందని వారు బాధితుడికి భరోసా కల్పించారు.





**మాట తప్పిన రేవంత్ రెడ్డి.. లాఠీ దెబ్బలే మిగిలాయి**

ఆసుపత్రిలో పరామర్శ అనంతరం బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. గౌతమ్ రావు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. అధికారంలోకి వస్తే నిరుద్యోగ యువతకు నెలకు నాలుగు వేల రూపాయల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పెట్టి, నేడు ఆ ఊసే ఎత్తడం లేదని దుయ్యబట్టారు. ఏటా డిగ్రీలు, పీజీలు పూర్తి చేసుకుని లక్షలాది మంది యువత బయటకు వస్తుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనీసం ఒక స్పష్టమైన జాబ్ క్యాలెండర్ ఎందుకు ప్రకటించడం లేదని ఆయన సూటిగా ప్రశ్నించారు. చదువుకున్న యువత తమ హక్కుల కోసం శాంతియుతంగా ఆందోళనలు చేస్తుంటే, వారిపై పోలీసులతో లాఠీచార్జీలు చేయిస్తూ, అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపుతున్నారని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం తేడా లేదని ఆయన విమర్శించారు.

**కమీషన్లపై ఉన్న ధ్యాస.. యువతపై లేదా?:**

బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ కుందే మాట్లాడుతూ స్థానిక మంత్రులు, కాంగ్రెస్ అగ్రనేతల వైఖరిని తీవ్రంగా తప్పుబట్టారు. ఎన్నికలకు ముందు సరూర్ నగర్ సభలో ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీలు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ఆయన నిలదీశారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సొంత జిల్లాలోనే ఒక నిరుద్యోగి ఆత్మహత్యాయత్నం చేస్తే, కనీసం వచ్చి పరామర్శించే తీరిక ఆయనకు లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రులు కేవలం పదిహేను శాతం కమీషన్లు వసూలు చేసుకోవడంపైనే దృష్టి పెట్టారని, వందల కోట్లు పెట్టి మూసీ ప్రక్షాళన చేయడానికి బడ్జెట్ ఉంటుంది కానీ, యువతకు ఉద్యోగాలు ఇవ్వడానికి మాత్రం రాష్ట్ర ఖజానాలో డబ్బులు ఉండవా అని సంచలన ఆరోపణలు చేశారు. జిల్లాకు చెందిన మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు కూడా ఈ ఘటనపై కనీసం స్పందించకపోవడం వారి బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు.

**ఉద్యమించకపోతే ఊరుకునేది లేదు:**

ప్రభుత్వ తీరుకు నిరసనగా ఆసుపత్రి వద్ద నుంచి బీజేపీ నాయకులు, బీజేవైఎం కార్యకర్తలు భారీ ర్యాలీగా ఖమ్మం జెడ్పీ సెంటర్ కు చేరుకున్నారు. నిరుద్యోగులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నడివీధిలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్ లో ఉన్న ఉద్యోగ నియామకాలను పూర్తి చేయాలని, స్పష్టమైన మెగా డీఎస్సీ మరియు ఇతర గ్రూప్స్ క్యాలెండర్ ను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతను ఏకం చేసి, సచివాలయాన్ని ముట్టడిస్తామని బీజేపీ శ్రేణులు ప్రభుత్వాన్ని హెచ్చరించాయి. ఈ ఆందోళన కార్యక్రమంలో అధికార ప్రతినిధి వాగదాన్ని పుల్లారావు యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల నాగేందర్, యువ మోర్చా రాష్ట్ర కార్యదర్శి వైష్ణవ్, యువ మోర్చా ఖమ్మం జిల్లా అధ్యక్షులు శాసనాల సాయిరాం, మధిర అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి విజయరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వరరావు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మందా సరస్వతి, జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీ లక్ష్మీ రెడ్డి, నాయకులు ఆర్ వి ఎస్ యాదవ్, రీగని ప్రతాప్, అల్లిక అంజయ్య, ఏలూరి నాగేశ్వరరావు, వేణుగోపాల్ రెడ్డి, అనంతు ఉపేందర్ గౌడ్, రీగను ప్రతాప్, డి కొండ శ్యామ్ స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అనుమానాస్పదన స్థితిలో యువకుడు మృతి విచారణ చేపట్టిన పోలీసులు

**మన నేషనలిస్ట్/ చిన్న శంకరంపేట ఆగస్టు 3**



అనుమాన స్పందన స్థితిలో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని గవలపల్లి చెరువులో ఆదివారం చోటుచేసుకుంది పోలీసులు స్థానికుల కథల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి మండల పరిధిలోని గవ్వలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అగ్రహారం గ్రామానికి చెందిన మెట్టు రాజు 28 గవ్వల పల్లి గ్రామ శివారులోని చెరువులో తీసుకొని వెళ్తుండగా రాజు ట్రాక్టర్ నుండి కింద పడిపోయాడు కేజీలు ట్రాక్టర్ సుమారు 20 మీటర్ల దూరంలో నడిచెరువులోకి వెళ్లి ఆగి ఉంది రాజు ప్రమాదశాస్తు ట్రాక్టర్ పై నుండి కింద పడ్డాడు లేదా పొలం పక్కనే ఉన్న హై టెన్షన్ కరెంట్ షాక్కు అర్థింగ్ షాక్ తో కిందపడి మరణించాడు అనే సందేహం నేలకొండి స్థానికులు చెరువులో ఆగి ఉన్న ట్రాక్టర్లు గుర్తించి సంఘటన స్థలానికి పెద్ద ఎత్తున తరలి వెళ్లారు మృతుడు కాలు చేయి విరిగిపోయి ఉంది విషయానికి తెలుసుకున్న చిన్న శంకరంపేట ఎస్సై శివానంద సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు మృతుడి భార్య కావ్య తల్లిదండ్రులు బిక్షపతి పార్వతి తమ్ముడు ఉన్నారు మృతుని భార్య కావ్య ఫిర్యాదు మేరకు చిన్న శంకరంపేట ఎస్సై శివానంద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

# ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు

326 వినతులను స్వీకరించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా..

అధికారులకు స్పష్టమైన ఆదేశాలు

**జనగామ జిల్లా, ఆగస్టు 3 (మన నేషనలిస్ట్):**

ప్రజల సమస్యల పరిష్కారమే పాలనకు అసలైన గీటురాయని, ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా శాఖల మధ్య సమన్వయంతో పనిచేసి పెండింగ్‌లో ఉన్న అర్జీలను వెంటనే పరిష్కరించాలని స్పష్టం చేశారు.సోమవారం జిల్లా సమీకృత కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్‌షాలోంతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి నేరుగా వినతిపత్రాలను స్వీకరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఓర్పుగా విని, సంబంధిత శాఖల అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ వారపు ప్రజావాణిలో మొత్తం 326 దరఖాస్తులు అందాయి. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, భూముల సర్వే నంబర్ల సవరణ, పాస్‌పుస్తకాల మార్పులు, మ్యుటేషన్, ఇంటి వ్యర్థాల నిర్వహణ, ఇతర రెవెన్యూ, సంక్షేమ, పౌర సమస్యలకు సంబంధించిన వినతులు అధికంగా నమోదయ్యాయి. ప్రజావాణిలో వచ్చిన ప్రతి అర్జీపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ, సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హెచ్చరించారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పరిపాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ భాస్కర్, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ మాతృ నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# భూములు కబ్జా చేస్తున్న నాన్-ట్రైబల్స్‌పై ఎల్ టి ఆర్ కేసులు తప్పవు ఏ ఎస్ పి హెచ్చరిక

1/70 చట్టానికే సవాల్ విసురుతున్న వారిపై జాలి చూపించాల్సిన అవసరం లేదు

నాన్-ట్రైబల్స్ అక్రమ కట్టడాలు, స్థిర నివాసాలపై ఆదివాసులంతా మూకుమ్మడిగా కేసులు పెట్టాలి

ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఏ ఎస్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను పిలుపు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో మన నేషనలిస్ట్ ఆగస్టు 03.**

ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసుల అమాయకత్వాన్ని మానవత్వాన్ని ఆసరాగా చేసుకుని భూములను కబ్జా చేస్తూ, తిరిగి ఆదివాసులపైనే పెత్తనం చెలాయించాలని చూస్తున్న నాన్-ట్రైబల్స్‌పై ఎల్.టి.ఆర్ (భూబదిలీ నిషేధ చట్టం) కేసులు నమోదు చేయడం తప్పదని ఆదివాసీ సంక్షేమ పరిషత్ ( ఏ ఎస్ పి ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను హెచ్చరించారు. గురువారం రోజున రంపచోడవరం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ( ఎస్ డి సి ) కోర్టులో ఆదివాసుల తరపున వివిధ ఎల్ టి ఆర్ కేసుల విచారణకు హాజరైన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కుంజా శ్రీను మాట్లాడుతూ బ్రతుకుదెరువు కోసం ఏజెన్సీకి వచ్చిన కొందరు నాన్-ట్రైబల్స్ ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా భూకబ్జాలకు పాల్పడటమే కాకుండా, ఏకంగా దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులో ఆదివాసీ చట్టాలనే సవాల్ చేయడం దారుణమన్నారు. మన తండ్రులు, తాతలు జాలి చూపించడం వల్లే ఈరోజు వలస వచ్చిన నాన్-ట్రైబల్స్ ఏజెన్సీలో ఆదివాసులకు భూములు లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మన భూభాగ రక్షణ కోసం రూపొందించిన 1/70 చట్టాన్నే రద్దు చేయాలని సుప్రీంకోర్టు మెట్లెక్కిన నాన్-ట్రైబల్స్‌పై ఇక ఎంతమాత్రమూ జాలి చూపించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఆదివాసుల భూములను కౌలు పేరుతో తీసుకుని పి శాశ్వత పట్టాలుగా మార్చు కున్న వారిపై, దౌర్జన్యంగా బెదిరించి కబ్జాలు చేసిన వారిపై, అలాగే ప్రభుత్వ ఆర్ అండ్ బి ( ఆర్ అండ్ బి), పంచాయతీ మరియు ఆదివాసీ భూములను ఆక్రమించి స్థిర నివాసాలు, వ్యాపార దుకాణాలు ఏర్పాటు చేసుకున్న ప్రతి ఒక్క నాన్-ట్రైబల్‌పై ఆది వాసు లందరూ మూకుమ్మడిగా ఎల్ టి ఆర్ కేసులు నమోదు చేయాలని పిలుపు నిచ్చారు. భూకబ్జాలను నిలదీస్తున్న ఆదివాసులపై బెదిరింపులకు దిగుతూ, తప్పుడు కేసులు బనాయిస్తున్న చర్యలను సహించేది లేదని, ప్రతి గ్రామంలోనూ, మండల కేంద్రంలోనూ ఉన్న అక్రమ కట్టడాలపై చట్టపరమైన పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఏజెన్సీ ప్రాంతంలో చట్టప్రకారం 1/70 చట్టాన్ని పక్కాగా అమలు చేయడంలో ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యం చెందిందని, ముఖ్యంగా ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ మరియు రెవెన్యూ శాఖల అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆది వాసులు ఎవరైనా భూసమస్యలు ఉంటే వెంటనే సంక్షేమ పరిషత్ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు, బాధితులు కాలింకోట శ్రీనివాస్, శారదా దేవి, అన్నిక శ్రీను, పొడియం అశోక్, సోందే లక్ష్మణ్ మరియు, బాధితులైన ఆదివాసీలు పాల్గొన్నారు.



# తల్లిపాలే బిడ్డకు అమృతం

పుట్టిన బిడ్డకు మొదటి టీకా ముర్రుపాలే (కొలెస్ట్రామ్)

శిశు ఎదుగుదలలో వీటి పాత్ర కీలకం

పాలెం వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక

**నాగర్ కర్నూల్ జూలై 3 మన నేషనలిస్ట్**

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ప్రతి సంవత్సరం ఆగస్టు ఒకటి నుండి ఏడవ తారీకు వరకు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఈరోజు పాలెం గ్రామపంచాయతీ నందు అంగన్వాడి సెక్టారుస్తాయి తల్లిపాల వారోత్సవాలు వైద్య ఆరోగ్యశాఖ మరియు శ్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పాలెం వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక గారు మాట్లాడుతూ బిడ్డకు అమ్మ పాలు అమృతంతో సమానమని బిడ్డ పుట్టిన అరగంట నుండి ముర్రుపాలు (కొలెస్ట్రామ్) త్రాగించాలని అట్టి పాలలో శిశువుకు అవసరమయ్యే ప్రోటీన్లు క్రొవ్వులు లాక్టోస్ సోడియం క్యాల్షియం ఫాస్ఫరస్ కార్బోహైడ్రేట్స్ ఉంటాయని కాబట్టి మూఢాచారాలు నమ్మకుండా అట్టిపాళ్ళు తప్పనిసరిగా తాగించాలని సూచించడం జరిగింది శిశువుకు తల్లిపాలు ఇవ్వడం వలన శిశువు ఎదుగుదలలో వీటి ప్రాముఖ్యత ఎంతో ఉంటుందని భవిష్యత్తులో మధుమేహము అధిక రక్తపోటు పసిరికల బారిన పడకుండా నియంతించగలుగుతాయని తెలిపారు కొంతమంది పాశ్చాత్తా మోజులో పడి అందం మరియు శరీర ఆకృతి చెదిరిపోతుందని పిల్లలకు పాలు ఇవ్వకుండా డబ్బా పాలు ఇవ్వడం వల్ల పిల్లలు అతిసారా నిమోనియా లాంటి జబ్బుల బారిన పడుతారని తెలిపారు శిశువుకు ఆరు నెలల పాటు తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లికి బిడ్డకు మధ్య అనుబంధం పెరుగుతుందని అదేవిధంగా రొమ్ము క్యాన్సరు అండాశయ క్యాన్సరు వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని తెలిపారు పిల్లలకు ఆరు నెలల పాటు తల్లిపాలు ఇవ్వడం వల్ల రోగ నిరోధక శక్తి పెరిగి మానసిక శారీరక ఎదుగుదలలో ముందు ఉంటారని తల్లిపాలలో విటమిన్ ఏ మరియు కె ఎక్కువగా ఉంటావని తెలియజేశారు లిఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోనాస్ రామకృష్ణ ఉపసర్పంచ్ గోవిందు శ్రీనివాసులు ఆరోగ్య విస్తరణ అధికారి బాదం రాజేశ్వర్ మెడికల్ కళాశాల డాక్టర్ సంతోష్ పి హెచ్ ఎన్ లు జయశిల సుభాషిని హెల్త్ అసిస్టెంట్ కూన గోవర్ధన్ ఏఎన్ఎంలు మల్లికా సరస్వతి ఆశా వర్కర్ జయమ్మ విజయ లీల షమీం అంగన్వాడి సూపర్వైజర్ రేణుక గౌడ్ మరియు వివిధ గ్రామాల అంగన్వాడీ టీచర్లు గ్రామంలోని గర్భిణీ స్త్రీలు పాలిచ్చు తల్లులు పాల్గొనడం జరిగింది



# రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆదివాసి హక్కులను విస్మరిస్తే భవిష్యత్తులో మూల్యం చెల్లించక తప్పదు - పాయం దొర హెచ్చరిక

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో మన నేషనలిస్ట్ ఆగస్టు 03.**



చర్ల మండల కేంద్రంలో గొండ్వా నా సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు ఇర్ప అంజిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంగం రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ షెడ్యూల్ ప్రాంతాలను ఊరికనే ప్రకటించలేదు అటవీప్రాంతాలను భూమిని నమ్ముకొని పోడు వ్యవసాయం సాగు చేసుకుంటూ తరతరాలుగా ఆదివాసి జీవన సంస్కృతిని సాంప్రదాయాను పాటిస్తూ బాహ్య ప్రపంచానికి ఆమడ దూరంలో ఉంటూ కొనసాగిస్తున్న ఆదివాసి జీవనశైలిని భారత ప్రభుత్వం గుర్తించి షెడ్యూలు ప్రాంతాలుగా ప్రకటించారని భారత ప్రభుత్వం ఎన్నికల విధానములో వచ్చినప్పటి నుండి షెడ్యూల్ ప్రాంతాలలోకి వలస గిరిజనే తరులు ప్రవేశించి ఆదివాసీల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని పచ్చళ్లకు పొగాకుకు ముడిపెట్టి ఆదివాసీల సారవంతమైన భూములను కాజేశారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కోనే రు రంగారావు గారి సిఫార్సులు పటిష్టంగా అమలు చేసి 90 శాతం ఆదివాసుల భూముల అన్యాక్రాంతం పై చర్య లు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంపీ ఎమ్మెల్యేలు ఆదివాసీల ఓట్లను వేయించుకొని చట్ట సభల్లో కూర్చోవడం కాదు ఆదివాసుల యొక్క అభివృద్ధి ఉద్యోగ కల్పన షెడ్యూల్ చట్టాల పరిరక్షణ వాటిపై ప్రభుత్వంతో మాట్లాడాలని సూచించారు. ఈ యొక్క సమావేశంలో గొండ్వా నా సంక్షేమ పరిషత్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి భీరబోయిన అరుణ. మండల ప్రధాన కార్యదర్శి కాయం శ్రీనివాసరావు పాల్గొన్నారు

# తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలి

## - గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

## - కందుగుల ఉపసర్పంచ్ మండ సతీష్

**హుజురాబాద్ ఆగస్టు 03 మన నేషనలిస్ట్ ప్రతినిధి**

తల్లిపాల ప్రాముఖ్యతను గర్భిణీలు, బాలింతలకు అవగాహన కల్పించాలని కందుగుల ఉపసర్పంచ్ మండ సతీష్ అన్నారు. సోమవారం మండలంలోని కందుగుల గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తల్లి పాలు బిడ్డకు ఎంతో మేలు చేస్తాయని, పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలన్నారు. కనీసం ఆరు నెలలు బిడ్డకు తల్లిపాలు పట్టించే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిపాల వల్ల చిన్నారుల్లో రోగ నిరోదక శక్తి పెరిగి ఆరోగ్యవంతులుగా ఎదుగుతారన్నారు. తల్లి పాలలో అనేక పోషకాలు, ఎంజైములు, హార్మోన్లు సమపాళ్లలో లభిస్తాయని తెలియజేశారు. 8 నెలలు నిండిన తర్వాత అదనపు ఆహారం అందిస్తూ 2 సంవత్సరాల వరకు తల్లి పాలు పట్టించాలన్నారు. చిన్నారులకు పోషక ఆహారాలను అందించాలని సూచించారు. అదే విధంగా బాలింతలు పసిపిల్లలకు పాలు ఇచ్చే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గర్భిణీలు పోషకాహారం తీసుకోవాలి..గర్భిణులు ఆహారం విషయంలో జాగ్రత్తలు పాటించాలని, జంక్‌ఫుడ్ తీసుకోవద్దన్నారు. తృణధాన్యాలైన కొర్రలు, సజ్జలను ఆహారంలో భాగం చేసుకోవాలన్నారు. సజ్జలు తినడం వల్ల రక్తంలో హిమోగ్లోబిన్ పెరుగుతుందని తెలిపారు. అనంతరం చిన్నారులకు అన్న ప్రాశన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముప్పు మహేష్, పంచాయతీ కార్యదర్శి మధుకర్, అంగన్వాడి టీచర్ లు రజిత, పద్మ, ఏఎన్ఎం సైదాబాన్, ఆశా వర్కర్స్ సరూప, స్వప్న, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# 3వ బెటాలియన్ రోడ్ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

## - ఇబ్రహీంపట్నం ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం: మున్సిపల్ అధ్యక్షులు ఎం.డి. గౌస్ పాషా

**ఇబ్రహీంపట్నం, 03 ఆగస్టు మన నేషనలిస్ట్**

రంగారెడ్డి జిల్లా, సోమవారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని 3వ బెటాలియన్ రోడ్ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధతో ఈ రహదారి నిర్మాణ పనులు ప్రారంభం కావడం ఎంతో సంతోషకరమని మున్సిపల్ అధ్యక్షులు తెలిపారు.ఈ అభివృద్ధి పనులు పూర్తి కావడం ద్వారా ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిగి, ప్రాంత అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రేగళ్ల కరకవాగు రహదారి నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని

## కలెక్టర్‌కు సర్పంచ్ లావుడ్య పూర్ణ నాయక్ వినతి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో మన నేషనలిస్ట్ ఆగస్టు 03.**

లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్లపాడు (పెద్దతండా) గ్రామపంచాయతీ సర్పంచ్ లావుడ్య పూర్ణ ఈరోజు జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం సమర్పించారు.రేగళ్ల నుండి కరకవాగు వరకు ఆర్ & బి శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న రహదారి నిర్మాణ పనుల్లో షోల్డర్ల నిర్మాణానికి ప్రమాణాలకు విరుద్ధంగా చెరువు మట్టిని వినియోగిస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. మోర్తాడ్ స్పెషిఫికేషన్స్ ఫర్ రోడ్ అండ్ బ్రిడ్జి వర్క్స్ క్లాస్ 305 మరియు ఇర్క్ (ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ ) నిబంధనల ప్రకారం రహదారి ఎంబాంక్‌మెంట్ నిర్మాణంలో అప్రూవెడ్ బారో ఎర్త్ / సెలెక్టెడ్ ఎర్త్ మాత్రమే ఉపయోగించాలని, కానీ నాణ్యతలేని చెరువు మట్టిని వినియోగించడం వల్ల భవిష్యత్తులో రహదారి బలహీనపడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశంపై సంబంధిత అధికారులతో వెంటనే క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పనులు చేపట్టేలా ఆదేశాలు ఇవ్వాలని సర్పంచ్ కోరారు. ప్రజాధనంతో నిర్మిస్తున్న రహదారులు దీర్ఘకాలం ప్రజలకు ఉపయోగపడేలా నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ గారు తగిన చర్యలు తీసుకుని, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా రహదారి నిర్మాణ పనులు కొనసాగించేలా చర్యలు చేపట్టాలని సర్పంచ్ లావుడ్య పూర్ణ విజ్ఞప్తి చేశారు.



# సౌత్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ 2026లోసత్తా చాటిన త్రివేణి విద్యార్థులు

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ ఆగస్టు 3**

ఖమ్మంలోని టీ ఎన్జీ ఓ ఫంక్షన్ హాల్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సౌత్ ఇండియా కరాటే ఓపెన్2026 పోటీలలో త్రివేణి టాలెంట్ స్కూల్, ఖమ్మం విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి పలు విభాగాల్లో విజేతలుగా నిలిచి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు.

**ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులు:**

1.ఎన్. భవిష్య (5వ తరగతి) 2.జె. జాస్మిక (5వ తరగతి )3.కె. భవిష్య (5వ తరగతి )4.జె.జస్వంత్ (7వ తరగతి)5.బి. కీర్తన వెపన్ (దీ గ్రూప్)9వ తరగతి 6.పి. రోహిత్ సంజయ్ రాజ్ కమిటీ (ఈా గ్రూప్)9తరగతి 7.డి. విఘ్నేశ్వర్ రెడ్డి కమిటీ (బి గ్రూప్)7వ తరగతి ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులు:8.ఎ. యోగిత (6వ తరగతి)9.కె. హితేష్ గుప్తా (7వ తరగతి)10.పి.హర్షిత (4వ తరగతి )11.వి. బెన్సన్ రాజ్ (సి గ్రూప్)6వ తరగతి తృతీయ స్థానం సాధించిన విద్యార్థులు:12.ప్రజ్వల్ సాయి (5వ తరగతి)13.బెనోని పి. (7వ తరగతి )14.బి. యువతేజ శ్రీ (5వ తరగతి) 15.బి. దేవాన్షి (5వ తరగతి ) 16.బి. మౌన్విత (6వ తరగతి) ఈ సందర్భంగా విజేతలందరినీ త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి ప్రత్యేకంగా అభినందిస్తూ, విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించడం పాఠశాలకు గర్వకారణమని తెలిపారు. క్రమశిక్షణ, నిరంతర సాధనతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రిన్సిపాల్. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం, కరాటే శిక్షకుల అంకితభావమే ఈ విజయానికి కారణమని పేర్కొంటూ, కరాటే కోచ్ వీరన్నకు,విజేతలందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా,సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ,క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్ ఉపాధ్యాయినీ -ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ-విద్యార్థులు పాల్గొని విజేతలను ఘనంగా అభినందించారు. త్రివేణి విద్యార్థుల ఈ విజయం పాఠశాలకు మరో మైలురాయిగా నిలిచింది.





# ఇందిరమ్మ ఇండ్ల చివరి బిల్లులు వెంటనే విడుదల చేయాలి

## - బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పల్లె శ్రీనివాస్ గౌడ్

**ఇబ్రహీంపట్నం, 03 ఆగస్టు మన నేషనలిస్ట్**



రంగారెడ్డి జిల్లా, ఇందిరమ్మ ఇంటి చివరి విడత బిల్లు రాకపోవడానికి గల కారణాలు ఏమిటని ఆదిభట్ల బి ఆర్ ఎస్ పార్టీ పల్లె శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు సొంత ఇల్లు కల్పించేందుకు చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇంటి నిర్మాణానికి 5లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తుంది. ఇందులో భాగంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేశారు. అయితే నిర్మాణం పూర్తయినప్పటికీ చివరి విడత బిల్లులు ఇప్పటివరకు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల ఖాతాల్లో జమ కాలేదు. చివరి బిల్లులు రాకపోవడంతో ఇప్పటికే అప్పులు చేసి ఇల్లు కట్టుకున్న పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బిల్లులు ఆలస్యం కావడానికి గల కారణాలేమిటని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి వెంటనే స్పందించి, పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల చివరి బిల్లులను త్వరితగతిన విడుదల చేయించాలని కోరుతున్నారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా పేదలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తి నిధులు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు బి ఆర్ ఎస్ పార్టీ పల్లె శ్రీనివాస్ గౌడ్.

# ఎం.ఎస్ ఖాదీ వస్త్ర దుకాణాన్ని ప్రారంభం

## పెద్దకొత్తపల్లి మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్

**నాగర్ కర్నూల్ జూలై 3 మన నేషనలిస్ట్**

హైదరాబాద్‌లోని లకిడికాపూల్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎంఎస్ ఖాదీ వస్త్ర దుకాణం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. దుకాణ యజమానులు మహేష్, సురేష్ ఆహ్వానం మేరకు నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై దుకాణాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ మాట్లాడుతూ, ఖాదీ వస్త్రాల వినియోగం పెరగడం ద్వారా స్వదేశీ ఉత్పత్తులకు ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు. వ్యాపారంలో నాణ్యత, వినియోగదారుల పట్ల మర్యాదతో వ్యవహరిస్తే మంచి విజయాలు సాధించవచ్చని సూచించారు.అలాగే, ఎంఎస్ ఖాదీ వస్త్ర దుకాణం విజయవంతంగా అభివృద్ధి చెందాలని, లియజమానులు మహేష్, సురేష్ వ్యాపారంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



# తెలంగాణ మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త!!

**మన నేషనలిస్ట్ వనపర్తి జిల్లా ప్రతినిధి**



సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మత్స్యశాఖ వాకిటి శ్రీహరి కృషితో ఉచిత చేపపిల్లల పంపిణీ నిధులు మంజూరు పట్ల రాష్ట్రం మరియు జిల్లా మత్స్యకారుల తరపున హర్ష వ్యక్తం తెలిపిన, వనపర్తి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చీఫ్ ప్రమోటర్ పుట్ట బాలరాజు. ఉచిత చేప, రొయ్య పిల్లల పంపిణీ కోసం 2026-2027 ఏడాదికి గాను 90 కోట్ల చేప పిల్లలకు రూ.116 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం.పుట్ట బాలరాజు మాట్లాడుతూ... ఆలస్యం చేయకుండా వెంటనే టెండర్ షెడ్యూలు విడుదల చేసి, టెండర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి, ఉచిత చేప పిల్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభించాలని కోరారు. ఈ మధ్యకాలంలో ఉత్తర తెలంగాణలో భారీ వర్షాల వల్ల, దక్షిణ తెలంగాణ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ఎగువనా భారీ వర్షాలు కురవడంతో జూరాల ప్రాజెక్ట్ పూర్తిస్థాయిలో నిండి రైట్ లెఫ్ట్ కెనాల్స్ ద్వారా చెరువులు కుంటలలో నీళ్లు చేరుతున్న తరుణంలో ప్రభుత్వం తీపి కబురు తెలపటంతో మత్స్యకారుల ఆనందం వ్యక్తం చేస్తూ మంత్రివాకిటి శ్రీహరి కి అభినందన తెలియజేశారు.

# రెస్క్యూ చేసిన ఇద్దరూ పిల్లల పాఠశాలలో చేరిక

**నాగర్ కర్నూల్ జూలై 3 మన నేషనలిస్ట్**

కొల్లాపూర్ నియోజక వర్గంలో గత నెల లో ఆపరేషన్ ముస్కాన్-×శ్రీశ్రీ లో భాగంగా ఎక్కడైనా బాల కార్మికులు ఉన్నారా సెర్చ్ చేస్తుండగా ఇద్దరూ బాలల ను విముక్తి కల్పించి. చైల్డ్ వెల్ఫర్ కమిటీ ముందు హాజరు పరిచి అనంతరం వారికి మరియు తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి, సోమవారం కొల్లాపూర్ గాంధీ హై స్కూల్ లో అడ్మిషన్ చేసినట్లు చైల్డ్ హెల్ప్ లైన్ రమేష్, కోనేరు ఎన్జీవో స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఆంజనేయులు. తెలిపారు. పిల్లలను రెగ్యులర్గా పాఠశాలకు పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు.18 సంవత్సరాల పిల్లలతో పనులు చేయించరాదని పనిలో పెట్టుకుంటే కేస్ తో పాటు జరిమాణ కూడా వి దించడం జరుగుతుందని తెలిపారు .



# ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు బెడ్ సీట్లు పంపిణీ

## ప్రధానోపాధ్యాయులు( హెచ్ఎం )లింగయ్య

**నాగర్ కర్నూల్ జూలై 3 మన నేషనలిస్ట్**

పేద విద్యార్థుల కోసం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆశ్రమ గిరిజన బాలుర వసతి గృహాలు నెలకొల్పారు అందులో భాగంగా సోమవారం అమరాబాద్ మండల పరిధిలోని వటవర్లపల్లి ఆశ్రమ గిరిజన పాఠశాల బాలుర కు ప్రభుత్వం ద్వారా వచ్చిన బెడ్ షీట్లు అందజేశారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగయ్య ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల గ్రామాలలో వెనుకబడిన గిరిజన పిల్లల కోసం హాస్టల్ తో పాటు విద్య అందించేందుకు వసతి గృహాలు ఏర్పాటు చేసిందని ప్రతి ఒక్కరు కూడా పదవ తరగతి లోపు ఈ పాఠశాలలో చేర్చుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు



# ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కొత్త రేషన్ షాపులు, డీలర్లను మంజూరు చేయాలి

## - జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన బి ఎస్ పి నాయకులు

**ఇబ్రహీంపట్నం, 03 ఆగస్టు మన నేషనలిస్ట్**






రంగారెడ్డి జిల్లా, బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇన్ ఛార్జి బంగరిగళ్ళ మహేందర్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ప్రస్తుతం ఒక్కో రేషన్ షాపులో దాదాపు 1300 కార్డుల వరకు ఉన్నాయి. ఇటీవల నూతన రేషన్ కార్డుల సంఖ్య గణనీయంగా పెరిగిన కారణంగా ప్రజలు రేషన్ సరుకుల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో నూతనంగా రేషన్ షాపులు డీలర్లను మంజూరు చేయాలని వినతిపత్రంలో కోరారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బి ఎస్ పి సీనియర్ నాయకులు ధార యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# గోరింటాకు వేడుకలతో సంస్కృతి పరిరక్షణ

## - స్నేహితుల దినోత్సవంతో ఐక్యత సందేశం

## - ముఖ్య అతిథిగా పాల్గొన్న కౌన్సిలర్ అలివేణి నాగరాజు

**తొర్రూరు ఆగస్టు 03 (మన నేషనలిస్ట్)**

రాధిక రాకేష్ ట్యూషన్ ఆధ్వర్యంలోలి ఆషాఢ మాస గోరింటాకు వేడుకలు, స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 15వ వార్డు కౌన్సిలర్ చకివేల అలివేణి నాగరాజు ముఖ్య అతిథిగాహాజరై,విద్యార్థులకు స్నేహం, ఐకమత్యం, క్రమశిక్షణ, పరస్పర,సహకారంయొక్క,ప్రాముఖ్యతను,వివరించారు. మంచి స్నేహితులు జీవితంలో గొప్ప బలం అని, విద్యార్థులు చదువుతో పాటు మంచివిలువలను,అలవరచుకుని,తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలాఎదగాలని,సూచించారు.ఈ సందర్భంగా రాధిక రాకేష్ ట్యూషన్, నిర్వాహకురాలురాధి కరాకేష్ఎనమాల,మాట్లాడుతూ ఆషాఢ మాస గోరింటాకు వేడుకలు భారతీయ సంస్కృతి,సంప్రదాయాలను గుర్తు చేసే ప్రత్యేక పండుగ అని అన్నారు. ప్రకృతి ప్రసాదించే వర్షాలతో పంటలు సమృద్ధిగా పండాలని,రైతులు,సుఖసంతోషాలతో ఉండాలని, ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా, ఆనందంగా, మంచి సంస్కారం కలిగిన పౌరుడిగా ఎదగాలని, ఆకాంక్షించారు.విద్యార్థులు గోరింటాకు పెట్టించుకుని, ఫ్రెండ్షిప్ బ్యాండ్లు మార్చుకునిస్నేహితుల,దినోత్సవాన్ని,ఉత్సాహంగా,జరుపుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు, విద్యార్థులు నిర్వాహకులను,అభినందించారు. సంప్రదాయాలు, నైతిక విలువలు, స్నేహ బంధం గురించి విద్యార్థుల్లో అవగాహన పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలు అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో



విద్యార్థుల తల్లులు వి.స్వాతి వి.సరిత, స్వాతి లావణ్య శ్రీదేవి సునీత శంకరమ్మ విద్యార్థులు ఆద్య, ఆయుష్మతి ,సహస్ర, వైష్ణవి, యేషాశ్రీ రాకేష్ ఎనమాల, వేద్య ,శిశిర, అనన్య, ఆద్య,శివాని ,హరిణి,తరణి,ఆశ్రిత,రుత్విక ,నిత్య ,బ్రహ్మణి, లక్కి, రుచిక, తదితరులు పాల్గొన్నారు

# నాగర్ కర్నూల్ నూతన ఎస్సై వెంకట్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు

## నాగర్కర్నూల్ మున్సిపల్ చైర్మన్ శ్రీ తీగల సునేంద్ర కుమార్

**నాగర్ కర్నూల్ జూలై 3 మన నేషనలిస్ట్**

నాగర్కర్నూల్ పోలీస్ స్టేషన్కు నూతనంగా విధుల్లో చేరిన ఎస్సై శ్రీ వెంకట్ రెడ్డి ని నాగర్కర్నూల్ మున్సిపల్ చైర్మన్ శ్రీ తీగల సునేంద్ర కుమార్ మున్సిపల్ చైర్మన్ కార్యాలయంలో వైస్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు పరస్పర సహకారంతో పనిచేయాలని ఆకాంక్షించారు.



# తొర్రూర్ కొడకండ్ల మార్కెట్ కమిటీ ల అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొర్రూర్ ఆగస్టు 3 ( మన నేషనలిస్ట్)**

కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధి పనులకు 3.35 కోట్ల రూపాయల నిధులు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో అభివృద్ధి పనుల పై చర్చించి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి ధ్రువీకరణ పత్రం తీసుకున్నట్లు ఎమ్మెల్యే అశేషంగి రెడ్డి తెలిపారు. ఈ ప్రత్యేక నిధులతో ఈ ప్రత్యేక నిధుల తో 2 కోట్ల 41 లక్షల రూపాయలతో కొడకండ్ల వ్యవసాయ మార్కెట్లో భారీ కవర్ షెడ్ ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే యశస్వి రెడ్డి తెలిపారు. తొర్రూర్ వ్యవసాయ మార్కెట్లో 92 లక్షల రూపాయలతో మార్కెట్ ప్రధాన యార్డు ప్రధాన ద్వారం నుంచి గోదాము వరకు సిసి రోడ్ల నిర్మాణం చేపట్ట నున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ నిధులతో కొడకండ్ల తొర్రూర్ వ్యవసాయ శాఖ మార్కెట్లను అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ నిధులు మంజూర ఎటాక్లో చూసిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఏషా మార్కెట్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# సింగారెడ్డి పాలెం లో పాఠశాల విద్యార్థులకు స్టీల్ ప్లేట్ల పంపిణీ

## దాతల కుటుంబానికి పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు

**పెన్‌పహాడ్, ఆగస్టు 03 మన నేషనలిస్ట్:**

మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం ఉచితంగా స్టీల్ ప్లేట్లను పంపిణీ చేశారు. పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థిని యరకచర్ల దీక్షిత ఇచ్చిన సూచనతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.మాచారం గ్రామానికి చెందిన చిత్రం శివ జన్మదినాన్ని పురస్కరించుకుని, ఆయన జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు రూ. 6,000 విలువైన స్టీల్ ప్లేట్లను పాఠశాలలోని విద్యార్థులందరికీ అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్లేట్లతో పాటు అరటిపండ్లు, స్వీట్లు, కేకులను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండగా నిలిచిన దాతల కుటుంబ సభ్యులకు పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు పబ్బతి సరిత, ఉపాధ్యాయులు నల్ల శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు,విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కీర్తిశేషులు చిత్రం శివ తల్లిదండ్రులు చిత్రం మంగమ్మ-ముత్తయ్య, అక్కాబావలు యర్కచర్ల మానస-శ్రీనివాస్, మాచారం వార్డ్ మెంబర్ చిత్రం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



# రుద్రంగిలో రేపు పర్యటించనున్న రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి

**మన నేషనలిస్ట్ రుద్రంగి**







రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలో 46 కోట్ల వ్యయంతో నిర్మిం చనున్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) భవన నిర్మాణానికి భూమి పూజ చేయడనికి రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి,ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,కలెక్టర్ గారిమ అగ ర్వాల్,వస్తున్న సందర్భంగా చేస్తున్న ఏర్పాట్లను కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షుడు ఎర్రం గంగానర్సయ్య, పరి శీలిం చారు.ఈ సంద ర్భంగా, సర్పంచ్ గండి నారా యణ, మాట్లాడుతూ. మంగళ వారం జరిగే భూమిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ లు హాజరుకానున్నారని వెల్లడించారు.యువతకు ఆధునిక సాంకేతిక శిక్షణ అందించేందుకు ఈ అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ కాలేజీలో 260 సీట్లు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమానికి మండల ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో, వర్డు మెంబర్ ద్యావల రవి,నాయకులు గడ్డం శ్రీనివాస్,పల్లి గంగాధర్, రామకృష్ణ,పాల్గొన్నారు....

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం!

## - 8వ వార్డులో నీటి కష్టాలకు చెక్

## - త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం!

## - వార్డు ప్రజలకు ఊరట రెండు హ్యాండ్ బోర్లను ప్రారంభించిన

## - మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ

**సుల్తానాబాద్ ఆగస్టు-03 మన నేషనలిస్ట్**





సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలోని ఎనిమిదవ వార్డులో ప్రజలకు త్రాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యగా రెండు కొత్త హ్యాండ్ బోర్లను ఏర్పాటు చేసి, వాటిని మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ మున్సిపల్ పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ బిరుదు రాధాకృష్ణ మాట్లాడుతూ, పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చేయడం తమ పాలకవర్గం ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రతి వార్డులో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత మాట్లాడుతూ, ప్రజల అవసరాలను గుర్తించి వాటికి అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారమయ్యేలా చర్యలు కొనసాగుతాయని తెలిపారు. అలాగే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపాలిటీ అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేస్తామని పాలకవర్గం హామీ ఇచ్చారు.స్థానికులు రెండు హ్యాండ్ బోర్ల ఏర్పాటు వల్ల త్రాగునీటి సమస్యకు గణనీయమైన ఉపశమనం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, స్థానిక ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ చింతల రాజు, గాజుల రాజమల్లు, ఊట్ల వరప్రదీప్, ఈర్ల స్వరూప శేఖర్, కందునూరి సమత కుమార్, తొర్రి కొండ ప్రభాకర్, కల్వల శంకరయ్య, అమిరి శెట్టి శ్రావణి రాకేష్, సిద్ధ తిరుపతి, గాదాసు రవీందర్, చిలుక రాజేశం తదితర ప్రజాప్రతినిధులు, వార్డు నాయకులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అథ్లెటిక్స్‌లో ఐపీఎస్ విద్యార్థుల సత్తా

## - రాష్ట్ర స్థాయికి ఏడుగురు ఎంపిక

**సుల్తానాబాద్, ఆగస్టు-03 మన నేషనలిస్ట్**

పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్టీపీసీ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో సుల్తానాబాద్ పట్టణం లోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఐపీఎస్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు.అండర్-6 బాలబాలికల విభాగంలో రేష్మిక, ఆరుహి, మోహన్ రావు, అండర్-8 బాలుర విభాగంలో శివాన్ష్, అండర్ పది సంవత్సరాల బాలుర విభాగంలో శ్రేయన్ గౌడ్, సూర్య నంద, దేవాన్ష్ తమ తమ ఈవెంట్లలో మెడల్స్ సాధించి ఈనెల ఏడవ తేదీన హనుమకొండ లో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థుల ఈ విజయంపై పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శిక్షణ అందించిన పీఈటీలు సత్యం, సతీష్, జ్యోతిలను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ సునీత,మేనేజర్ శివ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీల ఎన్నికకు పిలుపు

**పెన్ పహాడ్, ఆగస్టు 3 మన నేషనలిస్ట్:**

మండల కేంద్రంలో సోమవారం ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు.. మండల అధ్యక్షులు కొండేటి గోపి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సమావేశానికి పెన్ పహాడ్ మండల ఇన్‌చార్జులు కొండపల్లి ఆంజనేయులు, కొత్తపల్లి అంజయ్య ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపులో భాగంగా మండలంలోని అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ శాఖ కార్యవర్గాలను త్వరలోనే ఎన్నుకోనున్నట్లు వారు తెలిపారు. మాదిగల ఐక్యతకు, హక్కుల పోరాటానికి ప్రతీకగా ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ దిమ్మెలను నిర్మించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. గ్రామ కమిటీల ఏర్పాటు ద్వారా క్షేత్రస్థాయిలో పార్టీని, సామాజిక పోరాటాలను మరింత బలోపేతం చేయాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి మండల అధ్యక్షులు గుగ్గిళ్ళ సామ్సంగ్ , కొండమీద గోపి, సీనియర్ నాయకులు కత్తి రవీందర్, మామిడి వెంకటేశ్వర్లు, నిమ్మది సతీష్, చిత్రం వెంకన్న, దాసరి వెంకులు, ఒగ్గు జలంధర్, ఒగ్గు ఉపేందర్, ఒగ్గు పద్మ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆల్ఫోర్స్‌లో ఘనంగా బోనాల సంబురాలు

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలు

## - చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి

**హుజూరాబాద్ ఆగస్టు 03 మన నేషనలిస్ట్ ప్రతినిధి**



హుజూరాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ పాఠశాలలో సోమవారం బోనాల మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి బోనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, ఐక్యత, సామాజిక సమైక్యతకు ప్రతీక అని అన్నారు. మన సంప్రదాయ పండుగలను భావితరాలకు పరిచయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన హౌస్ ఎలక్షన్స్‌లో గెలుపొందిన కెప్టెన్, వైస్ కెప్టెన్లతో పాటు ఎఫ్ఏ-1 పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను డాక్టర్ నరేందర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన పోతరాజుల వేషధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# హర్ష హై స్కూల్‌లో ఘనంగా బోనాల పండుగ వేడుకలు

**సుల్తానాబాద్ ఆగస్టు-02 మన నేషనలిస్ట్**



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను సుల్తానాబాద్ కనుకుల గ్రామంలోని హర్ష హై స్కూల్ ఆవరణలో అత్యంత వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి బోనం, పోతురాజు, అమ్మవారి వేషధారణలతో నిర్వహించిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించేలా ప్రత్యేకంగా అలంకరించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ విద్యావేత్త ఎం. శంకరయ్య హాజరై, ఈ సందర్భంగా మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, పౌరుషం, ఐక్యతకు ప్రతీక అని అన్నారు. ప్రజల రక్షణ, గ్రామాల శ్రేయస్సు కోసం అమ్మవారికి కృతజ్ఞతగా ఈ పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటారని తెలిపారు. నేటి యువతకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడం ప్రతి విద్యాసంస్థ బాధ్యత అని పేర్కొన్నారు.పాఠశాల కరస్పాండెంట్ ఎం. ఉమాదేవి మాట్లాడుతూ, విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను పరిచయం చేయాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం బోనాల వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల్లో సామాజిక విలువలు, సాంస్కృతిక చైతన్యం పెంపొందించడమే పాఠశాల లక్ష్యమని చెప్పారు.పాఠశాల డైరెక్టర్ ఎస్.కే. ఇక్బాల్ మాట్లాడుతూ, తెలంగాణ పండుగల విశిష్టతను భావితరాలకు అందించడంలో విద్యాసంస్థలు కీలక పాత్ర పోషించాలని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, సంస్కృతిపట్ల గౌరవాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, జానపద నృత్యాలు, బోనం ఊరేగింపు, అమ్మవారి పాటలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులు, గ్రామస్తులు విద్యార్థుల ప్రతిభను అభినందించారు.ఈ వేడుకల్లో హర్ష హై స్కూల్ కరస్పాండెంట్ ఎం. ఉమాదేవి, పాఠశాల డైరెక్టర్ ఎస్.కే. ఇక్బాల్, సాధన కళాశాల ప్రతినిధి వి. కిరణ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

# పుస్కూరి ప్రమీల మృతికి కన్నీరుమున్నీరైన పాలకుర్తి

## కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు.. పార్థివదేహానికి నివాళి

**జనగామ జిల్లా, ఆగస్టు 3 (మన నేషనలిస్ట్):**

పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన మాజీ జడ్పీటీసీ సభ్యుడు, జిల్లా జెడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాస్‌రావు తల్లి పుస్కూరి ప్రమీల మృతి స్థానికంగా విషాదాన్ని నింపింది. ఆమె మరణవార్త తెలిసిన వెంటనే మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి దయాకర్‌రావు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సోమవారం వారి స్వగృహానికి చేరుకుని పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. శోకసంద్రంలో మునిగిపోయిన కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎర్రబెల్లి దయాకర్‌రావు, వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ప్రమీలతో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, ఆమె ఆప్యాయత, నిరాడంబర జీవనం, కుటుంబ విలువలకు కట్టుబడి అందరి అభిమానాన్ని చూరగొన్న వ్యక్తిగా కొనియాడారు. ఆమె మరణం కుటుంబానికే కాకుండా, ఆమెను తెలిసిన వారందరికీ తీరని లోటని పేర్కొన్నారు. ప్రమీల ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ తీవ్ర విషాదాన్ని భరించే శక్తిని ఆమె కుటుంబ సభ్యులకు భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు. కొద్దిసేపు కుటుంబ సభ్యులతో కలిసి గడిపిన ఆయన, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మాజీ మంత్రి రాకతో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు కూడా అక్కడికి చేరుకుని పుస్కూరి ప్రమీల పార్థివదేహానికి నివాళులర్పించారు. అంతిమయాత్రలో విషాద వాతావరణం నెలకొనగా, కుటుంబ సభ్యుల రోదనలు ప్రతి ఒక్కరినీ కలచివేశాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పుస్కూరి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడికి సన్మానం

**బయ్యారం,మన నేషనలిస్ట్,ఆగస్టు 3.**

బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా ఇటీవల నూతనంగా ఎన్నికైన జులకంటి సీతారాం రెడ్డి ని సింగారం సర్పంచ్ సరస్వతి రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా నాయకులు సీతారాం రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్టీ బలోపేతానికి ఆయన సమర్థవంతంగా కృషి చేసి ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండాలని ఆకాంక్షించారు.మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చుంచు మమత,వార్డు సభ్యులు చెరుకుపల్లి మనీషా,గుగులోత్ అనూష,సపవత్ అనిత,విద్యాకమిటి చైర్మన్ గుగులోత్ స్వరూప,మాజీ ఎంపీటీసీ గోపాల్ నాయక్,గ్రామ అధ్యక్షుడు గంగావత్ రవి నాయక్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు చాట్ల వెంకన్న,చెరుకుపల్లి రవి,చుంచు సాయికిరణ్,గంగవత్ రాంకీ నాయక్,బాలరాజు, సపవత్ సంతోష్ నాయక్,ఉపలయ్య,తదితరులు పాల్గొన్నారు.



# మిషన్ హరితోదయతో పచ్చదనానికి శ్రీకారం చుట్టిన శ్రీ చైతన్య స్కూల్

**బయ్యారం,మన నేషనలిస్ట్,ఆగస్టు 3.**

శ్రీ చైతన్య స్కూల్ 1 బ్రాంచ్ లో ప్రతినెలా నిర్వహిస్తున్న స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా ఈ నెల మిషన్ హరితోదయ అనే పేరుతో పర్యావరణ పరిరక్షణ,సామాజిక అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించామని పాఠశాల ప్రిన్సిపాల్ మదార్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల కోసం వ్యాసరచన పోటీ,సింగింగ్,డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు.అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్యాల ఆర్టికల్చర్ యూనివర్సిటీ హెడ్ సైంటిస్ట్ డాక్టర్ ఎ.ప్రశాంత్ కుమార్ హాజరై మొక్కలు నాటి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ హరితోదయ ప్రాముఖ్యతను ప్రస్తుత వర్షాభావ పరిస్థితులలో ఎల్-నినో ప్రభావం నుండి ఎలా బయటపడాలో, రైతులు ఏ పంటలు సాగు చేస్తే మేలు అనే విషయాన్ని వ్యవసాయ కుటుంబ విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేయాలని వివరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను పాఠశాల సిబ్బందిని తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య,డీజీఎం చేతన్ మాథుర్,స్టేట్ అకాడమిక్ కోఆర్డినేటర్ జయరాజు,జోనల్ అకాడమీ కోఆర్డినేటర్ కృష్ణారావు లు అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ విద్యాసాగర్, సి బ్యాచ్ ఇంచార్జ్ మల్లేశం,ప్రైమరీ,ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ లు ప్రవల్లిక,షహనాజ్,సిసిఏ ఇంచార్జ్ కుమారస్వామి,ఏఓ సుధాకర్,పిఈటీ లు యాకయ్య,రాకేష్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.




# ఓటరు జాబితాల రూపకల్పనలో పారదర్శకత, ఖచ్చితత్వానికి ప్రాధాన్యం

## డిజిటలైజేషన్ ప్రక్రియలో ఎలాంటి డబుల్ ఎంట్రీలు, పొరపాట్లకు తావివ్వొద్దు

## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

**నాగర్ కర్నూల్ జూలై 3 మన నేషనలిస్ట్**

హైదరాబాద్‌లోని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ, డిజిటలైజేషన్ పనుల పురోగతి, ఎన్నికల సంఘం సవరించిన షెడ్యూల్ అమలుపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న ఓటరు జాబితా సవరణ కార్యక్రమం నిర్దేశించిన గడువులోగా పూర్తి కావాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ..., ప్రతి పోలింగ్ కేంద్ర పరిధిలో ఓటరు పేరు నమోదు, పేర్ల తొలగింపు, వివరాల సవరణ, చిరునామా మార్పు, లింగం, వయస్సు, ఇతర వ్యక్తిగత వివరాల్లో మార్పులకు సంబంధించిన దరఖాస్తులను అత్యంత జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశించారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) చేపడుతున్న డిజిటలైజేషన్ ప్రక్రియలో ఎలాంటి డబుల్ ఎంట్రీలు, నకిలీ నమోదులు, సాంకేతిక లోపాలు లేదా సమాచారం నమోదు చేసే సమయంలో పొరపాట్లు జరగకుండా అన్ని స్థాయిల్లో పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా మాత్రమే నమోదు చేయాలని స్పష్టం చేశారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..., ఓటర్ల జాబితా సవరణలో భాగంగా చేపడుతున్న డిజిటలైజేషన్ ప్రక్రియను ప్రజలు ఎన్నికల సిబ్బంది, బూత్ లెవల్ అధికారులు అందించే సేవలను సద్వినియోగం చేసుకుని ఓటరు జాబితాలను పూర్తిస్థాయిలో తప్పులులేకుండా రూపొందించేందుకు సహకరించాలని కోరారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఇప్పటికే



సమన్వయ సమావేశాలు నిర్వహించినట్లు కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలో గుర్తించిన ఎస్‌డీ అన్‌మ్యాపింగ్ ఎర్రర్ ఎంట్రీలకు సంబంధించిన ఓటర్ల జాబితాను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేసి, అవసరమైన సూచనలు, అభ్యంతరాలు తెలియజేయాలని కోరినట్లు తెలిపారు. రాజకీయ పార్టీల సహకారంతో పారదర్శకమైన, తప్పులులేని ఓటరు జాబితా రూపొందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, అందిన ప్రతి క్లెయిమ్, అభ్యంతరాన్ని ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పూర్తిస్థాయిలో పరిశీలించి, సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేసి, అవసరమైతే విచారణ నిర్వహించి పారదర్శకంగా నిర్ణయం తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో అదనపు కలెక్టర్ చెన్నయ్య, నాగర్ కర్నూల్ ఆర్డీఓ అర్చన, కొల్లాపూర్ ఆర్డీవో, బన్సీలాల్, అచ్చంపేట ఆర్డీవో యాదగిరి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రవికుమార్, డిటి కల్పన, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ 100 శాతం ఓటరు నమోదు పూర్తి చేసిన బీఎల్ఏకు సన్మానం

**బయ్యారం,మన నేషనలిస్ట్,ఆగస్టు 3.**

బయ్యారం మండలం సింగారం గ్రామంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశానుసారం ఎస్ఐఆర్ ప్రక్రియను 100 శాతం ఓటరు నమోదు పూర్తి చేసిన 42వ బూత్ బిఎల్ఎ గుగులోత్ మహేష్ నాయక్ ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జులకంటి సీతారాం రెడ్డి గ్రామ సర్పంచ్ సింగారం సపవత్ సరస్వతి రాందాస్ నాయక్ లు సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడంలో బీఎల్ఏ చూపిన కృషి ప్రశంసనీయమని అన్నారు. బాధ్యతాయుతంగా సర్ కార్యక్రమాన్ని నిర్వహించిన వారిని ప్రోత్సహించే ఉద్దేశంతో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చుంచు మమత,వార్డు సభ్యులు చెరుకుపల్లి మనీషా,గుగులోత్ అనూష వెంకటేష్,సపవత్ అనిత రాందాస్,విద్య కమిటీ చైర్మన్ గుగులోత్ స్వరూప,మాజీ ఎంపీటీసీ గోపాల్ నాయక్,గ్రామ అధ్యక్షుడు గంగావత్ రవి నాయక్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు చాట్ల వెంకన్న,చెరుకుపల్లి రవి,చుంచు సాయికిరణ్,గంగవత్ రాంకీనాయక్,బాలరాజు, సపవత్ సంతోష్ నాయక్, ఉపలయ్య,తదితరులు పాల్గొన్నారు.



# మహిళలను అడ్డుపెట్టుకుని చెత్త రాజకీయాలు మానుకోండి

- రేగా ను లక్ష్యంగా చేసుకుంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారు
- రాజకీయ కక్షతో పాల్తూ కేసులు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారు
- అశ్వాపురం మండల బీ=హా పార్టీ కమిటీ

**(మన నేషనలిస్ట్) ఆగస్టు 03, పినపాక ప్రతినిధి.**

అశ్వాపురం: మహిళలను అడ్డుపెట్టుకుని రాజకీయ లబ్ధి కోసం చెత్త రాజకీయాలకు పాల్పడటం సరికాదని,మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావును లక్ష్యంగా చేసుకుని చేస్తున్న ఆరోపణలు రాజకీయ కక్షసాధింపులో భాగమేనని నాయకులు మండిపడ్డారు.ఒక గిరిజన నాయకుడి గౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించడం బాధ్యతాయుతమైన రాజకీయాలకు ఏమాత్రం తగదన్నారు.దర్యాప్తు పూర్తికాకముందే ఎవరినైనా దోషిగా చిత్రీకరించే ప్రయత్నాలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు. రాజకీయంగా ఎదుర్కోలేక అబద్ధపు ప్రచారాలు,అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారని ఆరోపించారు.ఇలాంటి ప్రచారాలతో కొందరు క్షణిక ఆనందం పొందవచ్చేమో గానీ,ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని,నిజానిజాలను గుర్తించే తీర్పు ప్రజలదేనని స్పష్టం చేశారు. మా నాయకుడు రేగా అంటే నిప్పు ఆ నిప్పును చేత్తో పట్టుకోవాలని ప్రయత్నిస్తే కాలేది మీ చేతులే జాగ్రత్తగా రాజకీయాలు చేయండి వ్యక్తిత్వ హననానికి పాల్పడకుండా ప్రజా సమస్యలపై చర్చించండి అంటూ హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీపై ఎలాంటి అసత్య ప్రచారాలు చేసినా ప్రజల్లో తమ నాయకత్వానికి ఉన్న ఆదరణ ఏమాత్రం తగ్గదని,రాజకీయ కక్షతో చేసే ప్రతి ప్రయత్నానికీ ప్రజలే తగిన సమాధానం చెబుతారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మండల బీ=హా పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్,ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి,సీనియర్ నాయకులు కందుల కృష్ణార్జునరావ్,సూది రెడ్డి గోపిరెడ్డి,నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెన్న అశోక్ కుమార్,నక్కనబోయిన పాపారావు,మండల యువజన విభాగం అధ్యక్షుడు గద్దల రామకృష్ణ,కళ్యాణపురం ఉప సర్పంచ్ చల్లా రాజేష్,మల్లెలమడుగు ఉపసర్పంచ్ గాడిద మహేష్,కోడి గంగన్న,గొర్రెముచ్చు వెంకటరమణ,కడారి వేణు,మంగళగిరి రామకృష్ణ,మందా హుస్సేన్,శెట్టిపల్లి శేఖర్,కుక్కల రాంబాబు,జినక సంపత్,కడారి సైదులు,జయ కృష్ణా,సిద్దు, పవన్,రత్నం, శ్రీను,పున్నారావు, కిరణ్,నాగేశ్వరరావు, భద్రం,తదితర యువజన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




# ధనుసరి కోటయ్య ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవం

**బయ్యారం,మన నేషనలిస్ట్,ఆగస్టు 3.**

బయ్యారం మండలంలోని ఇర్సులాపురం ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పనిచేసిన ధనసరి కోటయ్య శుక్రవారం ఉద్యోగ విరమణ పొందారు.ఈ సందర్భంగా కోటయ్య స్వగృహం కట్టుగూడెం గ్రామంలో అభినందన సన్మాన మహోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్బంగా కార్యక్రమానికి హాజరైన వక్తలు మాట్లాడుతూ కోటయ్య తన వృత్తిని ప్రాణంగా ప్రేమిస్తూ విద్యార్థులకి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేశారన్నారు.ఉపాధ్యాయ వృత్తికే కాదు విద్యార్థుల భవిష్యత్తుకు సరైన నిర్వచనంగా తన సేవల్ని అందిస్తూ.. ప్రతీ పేద విద్యార్థిని బడి మెట్లు ఎక్కించే ప్రయత్నం చేసిన ఆ నిరడంబర గురువే ధనసరి కోటయ్య పలువురికి ఆదర్శంగా నిలిచారన్నారు.కోటయ్య విద్యతో పాటు స్టూడెంట్స్ ఆర్థికంగా వెనకబడి విద్య మానేసే విద్యార్థులను సైతం ఆర్థికంగా ఆదుకుంటు వారి విద్య పూర్తి చేసే విధంగా నిరంతరం కృషి చేశారు.ఇలా చెప్తా ఉంటే ఉపాధ్యాయ వృత్తిలో ఆయన సేవలు అనంతం.అమోఘం.. అద్వితీయం.దానిని మాటల్లో వ్యక్తీకరించలేం.ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన ఇలాంటి వ్యక్తి నిరాడంబరంగా తన పదవీ విరమణ కార్యక్రమం ఎలాంటి ఆర్భాటం హంగులకు పోకుండా పదవీ విరమణ పొందారు.అందుకే ఆయన నిరాడంబర గురువయ్యారు.అందరికీ ఆదర్శనీయంగా మారారని తోటి ఉపాధ్యాయులు అన్నారు.ఈ సందర్బంగా కోటయ్య,కోటమ్మ దంపతులకు ఉపాధ్యాయులు, మిత్రులు ఘనంగా శాలువాలతో, పూలమాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,బంధువులు,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# ఆపదలో ఆపన్నహస్తం

## పేదలకు ప్రాణాధారంగా నల్లగట్ల వీరయ్య మెమోరియల్ ఉచిత అంబులెన్స్ సేవలు. అత్యవసర వేళల్లో అండగా...

## అశ్వాపురంలో నిరంతర ఉచిత అంబులెన్స్ సేవలతో సన్మార్గ సేవ చారిటబుల్ ట్రస్ట్...

## ప్రాణాలకు భరోసా... పేదల కోసం నిరంతరం పరుగులు తీస్తున్న నల్లగట్ల వీరయ్య మెమోరియల్ అంబులెన్స్... సేవే పరమో ధర్మం... - ఉచిత అంబులెన్స్‌తో ప్రజలకు అండగా నిలుస్తున్న సన్మార్గ సేవ చారిటబుల్ ట్రస్ట్...

**(మన నేషనలిస్ట్) ఆగస్టు 03, పినపాక**






అశ్వాపురం: ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం గొప్ప మానవత్వమైతే, ఆ సేవను నిరంతరం కొనసాగించడం మరింత గొప్ప విషయం. అదే సేవా తత్వంతో అశ్వాపురం మండలంలో సన్మార్గ సేవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నల్లగట్ల వీరయ్య మెమోరియల్ ఉచిత అంబులెన్స్ సేవలు ప్రజలకు ప్రాణాధారంగా మారాయి. పేద, నిరుపేద కుటుంబాలకు అత్యవసర సమయంలో ఎలాంటి ఆర్థిక భారం లేకుండా వైద్య సేవలు అందించడం ద్వారా ఈ ట్రస్ట్ మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది. సోమవారం ఉదయం మండల కేంద్రంలోని జగదాంబ రోడ్డుకు చెందిన వీరయ్య అనారోగ్యంతో బాధపడుతుండక సకాలంలో మణుగూరులోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అంబులెన్స్ సిబ్బంది తమ సేవా నిబద్ధతను మరోసారి చాటిచెప్పారు. అత్యవసర సమయాల్లో వేగంగా స్పందిస్తూ ప్రాణాలను కాపాడేందుకు చేస్తున్న ఈ సేవలను స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావడంలో ఇటువంటి ఉచిత అంబులెన్స్ సేవలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ప్రజలు పేర్కొన్నారు. అవసరమైన ప్రతి సందర్భంలో అందుబాటులో ఉండే ఈ సేవ పేద కుటుంబాలకు ఎంతో ధైర్యాన్ని, భరోసాను కల్పిస్తోందని.ఈ సందర్భంగా సన్మార్గ సేవ చారిటబుల్ ట్రస్ట్ అధినేత సత్యప్రకాశ్ నల్లగట్ల మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను కాపాడటమే తమ ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ ఈ ఉచిత అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ప్రజారోగ్యమే లక్ష్యం

## నాణ్యమైన వైద్య సేవలకు సమష్టి కృషి చేయాలి - డీఎంహెచ్‌వో డా. బి. రాజా రెడ్డి

**వరంగల్ జిల్లా ఆగస్టు03మన నేషనలిస్ట్.**

వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన డా. బి. రాజా రెడ్డిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రామ్ అధికారులు, జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీలు), పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్లు (ఎంఎల్‌హెచ్‌పీలు) మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డీఎంహెచ్‌వో డా. బి. రాజా రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన, సకాలంలో, అందుబాటులో ఉండే వైద్య సేవలను అందించడం తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి పేద కుటుంబానికి మెరుగైన వైద్య సేవలు చేరేలా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, ఆరోగ్య పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రతి వైద్యాధికారిపై ఉందన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను నిబద్ధతతో అమలు చేస్తూ మాతా-శిశు సంక్షేమం, అంటువ్యాధుల నియంత్రణ, వ్యాధుల నివారణ, ప్రజారోగ్య పరిరక్షణ వంటి అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంపొందేలా ప్రతి వైద్యాధికారి సేవాభావంతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కోరారు. జిల్లాలోని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రజలకు ఆదర్శవంతమైన సేవలు అందించేలా కృషి చేయాలని, ఆస్పత్రుల్లో పరిశుభ్రత, మందుల లభ్యత, సిబ్బంది సమయపాలన, రోగులకు మర్యాదపూర్వక సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. శాఖాపరమైన సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే, తన పరిధిలో పరిష్కరించగల అంశాలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. జిల్లాలో వైద్య సేవల నాణ్యతను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు అధికారులు, వైద్యులు, సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజారోగ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని, సేవా





దృక్పథంతో పనిచేస్తేనే ప్రభుత్వ లక్ష్యాలు విజయవంతమవుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రామ్ అధికారులు డా. రాజమౌళి, డా. ఐ. ప్రకాష్, డా. రవీందర్‌తో పాటు జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఎంఎల్‌హెచ్‌పీ వైద్యులు, ఇతర ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్.అన్నారం లో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**పెన్‌పహాడ్, ఆగస్టు 3 మన నేషనలిస్ట్:**

మండలంలోని నాగులపాటి అన్నారం గ్రామంలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి అంగన్‌వాడీ టీచర్ భాస్కరమ్మ నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన వీధుల గుండా విద్యార్థుల తల్లిదండ్రులు, గర్భిణులు, బాలింతలతో కలిసి భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు.అనంతరం జరిగిన సమావేశంలో అంగన్‌వాడీ టీచర్ భాస్కరమ్మ మాట్లాడుతూ.. బిడ్డ పుట్టిన వెంటనే గంట లోపు ముర్రుపాలు పట్టించడం ఎంతో అవసరమన్నారు. ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకాలా పనిచేసి, రోగనిరోధక శక్తిని పెంచుతుందని వివరించారు. శిశువుకు ఆరు నెలల వయస్సు వచ్చేవరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఆ తర్వాతే అనుబంధ పోషకాహారాన్ని అందించాలని తల్లులకు సూచించారు. చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తల్లిపాలే బలమైన పునాది అని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, గర్భిణులు, బాలింతలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో నిర్లక్ష్యం సహించేది లేదు

-అధికారులపై ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆగ్రహం.

-శ్రీరంగాపురం ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే.

-తాగునీరు, మరుగుదొడ్లు, తరగతి గదుల సమస్యలపై తీవ్ర అసంతృప్తి.

-విద్యార్థుల ఆరోగ్యం, భద్రతతో రాజీ పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక.

**పెబ్బేరు ఆగస్టు03 మన నేషనలిస్ట్**

వనపర్తి నియోజకవర్గంలోని శ్రీరంగాపురం మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలను వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సోమవారం ఆకస్మికంగా సందర్శించి క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ప్రతి తరగతి గదిని పరిశీలించిన ఎమ్మెల్యే నేరుగా విద్యార్థులతో మాట్లాడి పాఠశాలల్లో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సౌకర్యం లేకపోవడం, తరగతి గదులు సక్రమంగా లేకపోవడం, మరుగుదొడ్లు అత్యంత దయనీయ స్థితిలో ఉండడం వంటి సమస్యలను విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు.వంటగదిలో పరిశుభ్రత, కూరగాయల నాణ్యత, వంట సామగ్రి, విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, ప్రతి విద్యార్థికి పరిశుభ్రమైన, నాణ్యమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందించాలని సంబంధిత సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలల్లో మరుగుదొడ్లు శుభ్రంగా లేకపోవడంపై ఎమ్మెల్యే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, విద్యార్థుల ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం ఏమాత్రం సహించబోమన్నారు. వెంటనే మరుగుదొడ్లను శుభ్రపరచి, నిరంతర పరిశుభ్రతకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తరగతి గదుల్లో ఫ్యాన్లు పనిచేయకపోవడం, కొన్ని గదుల్లో మౌలిక వసతులు లేకపోవడంపై కూడా ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఇబ్బందులు పడకుండా వెంటనే ఫ్యాన్లకు మరమ్మతులు చేపట్టి, అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. పాఠశాల ఆవరణలో కొందరు గ్రామస్తులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు తెలిసిందని పేర్కొన్న



ఎమ్మెల్యే, విద్యాలయ ప్రాంగణం పవిత్రమైన విద్యా కేంద్రంగా ఉండాలని, ఇటువంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. పాఠశాల ఆవరణలో భద్రతను కట్టుదిట్టం చేసి, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన మౌలిక వసతులు అందించడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. విద్యార్థుల భవిష్యత్తుతో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదు. సమస్యలు వెంటనే పరిష్కరించాలి.లేకపోతే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవు" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, సర్పంచ్ మద్దిలేటి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీహరి రాజు, పాఠశాల ఉపాధ్యాయులు,ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి విద్యాసంస్థల నివాళి

**నర్సంపేట, ఆగస్టు 3 (మన నేషనలిస్ట్):**

వరంగల్ జిల్లా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతికి సంతాపంగా నల్లబెల్లి మండలంలోని ఆయన నివాసంలో సోమవారం నర్సంపేట ప్రైవేటు విద్యాసంస్థల ప్రతినిధులు ఘనంగా నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఆచార్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జీజుల సాగర్, డిపోడీల్స్ స్కూల్ చైర్మన్ చింతల నరేందర్, కాకతీయ గురుకులం యాజమాన్యానికి చెందిన కమలాకర్‌తో పాటు సంస్థ డైరెక్టర్లు పాల్గొన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రజాప్రతినిధిగా నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆకస్మిక మృతి ప్రజలకు, ముఖ్యంగా నర్సంపేట ప్రాంతానికి తీరని లోటని పేర్కొన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# శ్రీ చైతన్య లో గోరింటాకు సంబరాలు

**వెల్గటూర్ ఆగస్టు03 (మన నేషనలిస్ట్)**

జగిత్యాల జిల్లా మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల లో ఆషాడ మాసం సందర్భంగా మహిళా ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బిడారి సతీష్ మాట్లాడుతూ పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు సమాజంలో జరిగే ప్రతి విషయం తెలియజేప్పాలని సదుద్దేశంతో ప్రతీ కార్యక్రమాన్ని పాఠశాలలో నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. పూర్వకాలంలో గోరింటాకు ధరించడం వల్ల వర్షాకాలంలో సంభవించే క్రీములు, చిన్న చిన్న బ్యాక్టీరియాలు మన చేతి పైకి రాకుండా గోరింటాకు అడ్డుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వనజ, అంజలి,గౌతమి , సంధ్య, మల్లీశ్వరి, అండాల్, రజిత, సాత్విక,,కళ్యాణి, సునీత, సాహితి, అనూష, రంజిత, సువర్ణ, స్వప్న, శిరీష, అనిత, వ్యాయామ ఉపాధ్యాయురాలు సుమ విద్యార్థులు పాల్గొన్నారు.




# మేఘన్న అభయ హస్తం

**పెబ్బేరు ఆగస్టు03 మన నేషనలిస్ట్**

వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం తోమాలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త బోరింగ్ రాముడు గారు గత వారం రోజులుగా అనారోగ్యం తో బాధ పడుతూ నిన్న 2-8-2026 రోజునా అకాల మరణం చెందడం జరిగింది అట్టి వ్యక్తి కి దహన సంస్కారాల నిమిత్తం తో మాలపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు గౌరవ మీరా మేఘారెడ్డి గారి ఆదేశాల మేరకు మేఘన అభయ హస్తం కింద 5000/-వేల రూపాయలు మృతుని కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ అశోక్ కుమార్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, ఉప సర్పంచ్ రాంబాబు, మాజీ గ్రామ అధ్యక్షులు రంగన్న యాదవ్, డైరెక్టర్ రామన్ గౌడ్, వార్డ్ మెంబెర్ ఉమేష్ గౌడ్, మాజీ వార్డ్ మెంబర్ మహేష్ బాబు, రమేష్ కుమార్,మరియు శివకుమార్, వార్డు మెంబర్ రాముడు తదితరులు పాల్గొని నివాళులు అర్పించడం జరిగింది.



# అసైన్డ్ భూములకు పూర్తిస్థాయి భూమి హక్కులు కల్పించాలి

## ఐన్యూూ జాతీయ కౌన్సిల్ సభ్యులు బోయిని అశోక్

**కరీంనగర్ మన నేషనలిస్ట్**

ఐన్యూూ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని తిరుపతి ఆధ్వర్యంలో కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో అశోక్ తిరుపతి లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని దళిత హక్కుల పోరాట సమితి డి హెచ్ పి ఎస్ రాష్ట్ర కౌన్సిల్ పిలుపులో భాగంగా తమరి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి దళిత సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది కాంగ్రెస్ పార్టీ ఎస్సీ చేవెళ్ల డిక్లరేషన్ హామీల అమలు తక్షణమే అమలు చేయాలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభయ హస్తం పథకం ద్వారా 12 లక్షలు ప్రతి దళిత కుటుంబానికి తక్షణమే ఆర్థిక సహాయం అందించాలి ఎస్సీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. అసైన్డ్ భూములకు పూర్తిస్థాయి భూమి హక్కును కల్పించాలి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో దళితులకు ప్రాధాన్యత ఇవ్వాలి. పేదల ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలి పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించాలి ఎస్సీ సబ్ ప్లాన్ పథకాన్ని పునరుద్ధరించాలి గ్రామాల్లో బెల్ట్ షాపులను నియంత్రించాలి ఇండస్ట్రియల్ రుణాల సబ్సిడీని వెంటనే విడుదల చేయాలి . పోడు వ్యవసాయం చేస్తున్న దళితులకు తక్షణమే పట్టాలు ఇవ్వాలి ఇట్టి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం అత్యవసరంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకొని దళితులకు న్యాయం చేయవలసిందిగా తమరి ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని వినయపూర్వకంగా కోరుతున్నాము ఈ కార్యక్రమంలో ఐన్యూూ నాయకులు లంకదాసి కళ్యాణ్ ఇల్లందుల సురేందర్ యుగేందర్ మురళి నర్సింగ్ రాజు అశోక్ కొమురన్నలు పాల్గొనడం జరిగింది



# విలేఖరి బంధువైతే రూల్స్ వర్తించవా?

విలేకరి బంధువు కు ఒక రూల్ సామాన్య మనిషికో ఇంకో రూలా?

ఇతరులకు నీతులు... తమకొచ్చేసరికి మౌనమా?

రాజీవ్ నగర్,గౌతమ్ నగర్‌లో ప్రభుత్వ భూములపై ఆక్రమణలపై సమగ్ర విచారణకు డిమాండ్.

విలేకరికి సంబంధించిన నిర్మాణాలపైనా తనిఖీలు చేయాలని స్థానికుల విజ్ఞప్తి..

**మన నేషనలిస్ట్ మేడిపల్లి ఆగస్టు0 3**

బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని రాజీవ్ నగర్,గౌతమ్ నగర్ ప్రాంతాల్లో ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలపై ఇటీవల కథనాలు వెలువడుతున్న నేపథ్యంలో ఈ అంశంపై కొత్త చర్చ మొదలైంది.ఇతరుల ఆక్రమణలను వేలెత్తి చూపుతూ వార్తలు ప్రచురిస్తున్న ఒక రిపోర్టర్‌కు సంబంధించిన నిర్మాణాలపైనా ఇప్పుడు స్థానికులు ఆరోపణలు చేస్తున్నారు.స్థానికుల కథనం ప్రకారం,ప్రభుత్వ భూమిగా భావిస్తున్న ప్రాంతంలో సదరు రిపోర్టర్‌కు సంబంధించిన బంధువు ఒక నివాస గృహంతో పాటు బహుళ అంతస్తుల భవనం నిర్మాణం కొనసాగుతోందని ఆరోపిస్తున్నారు.ఈ నిర్మాణాలకు మున్సిపల్ లేదా రెవెన్యూ శాఖ నుంచి అవసరమైన అనుమతులు ఉన్నాయా లేదా అనే విషయాన్ని అధికారులు స్పష్టం చేయాలని వారు కోరుతున్నారు.రెవెన్యూ, మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి వాస్తవాలను వెల్లడించాలని,ఇతరులపై అమలు చేసే నిబంధనలనే అందరికీ సమానంగా వర్తింపజేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.ప్రభుత్వ భూమిని ఆక్రమించినా,అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టినా,వారి హోదా లేదా వృత్తితో సంబంధం లేకుండా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.ఇతరులపై వచ్చిన ఆరోపణలపై స్పందించినట్లుగానే,ఈ నిర్మాణాలపై వచ్చిన ఆరోపణలను కూడా అధికారులు నిష్పాక్షికంగా విచారించి నివేదికను బహిర్గతం చేయాలని కోరుతున్నారు...



# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన పెబ్బేర్ మాస్టర్ మైండ్స్ విద్యార్థులు

**పెబ్బేరు ఆగస్టు03 మన నేషనలిస్ట్**

వనపర్తి జిల్లా అథ్లెటిక్స్ ఎంపిక పోటీల్లో జిల్లాస్థాయిలోప్రతిభ కనబర్చి, రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మాస్టర్ మైండ్ స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. అండర్-6: లో అర్షిత్ 60 మీటర్ల పరుగులో ప్రథమ స్థానం,అండర్-8: లో యశిత 200 మీటర్ల పరుగులో ప్రథమ స్థానం అండర్-8:లో అక్షయ 60 మీటర్ల పరుగులో ప్రథమ స్థానం అండర్-12: లో బాల శశ్వని 60 మీటర్ల పరుగు మరియు స్టాండింగ్ బ్రాడ్ జంప్ విభాగాల్లో ద్వితీయ స్థానం సాధించి జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి అర్హత సాధించారు. ఇట్టి విద్యార్థులు ఈనెల 7, 8 వ తేదీల్లో జె .ఎన్. స్టేడియం, హనుమకొండలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ ఈర్లదిన్నె రంగారెడ్డి గారు మరియు ఉపాధ్యాయులందరూ హృదయపూర్వకంగా అభినందించారు. పాఠశాల డైరెక్టర్ ఈర్లదిన్నె రంగారెడ్డి గారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలోనూ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి మన వనపర్తి జిల్లాకు మరియు పెబ్బేరు పట్టణానికి మంచి గుర్తింపును తీసుకురావాలని కొనియాడారు. విద్యార్థులందరూ వ్యక్తిగతమైనటువంటి క్రమశిక్షణతో, కఠోరమైనటువంటి సాధన చేసి, జాతీయస్థాయిలోను మరియు రాష్ట్రస్థాయిలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.



# పీఎస్‌వో రామకృష్ణ తండ్రి బుచ్చన్న మృతి పట్ల ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సంతాపం

## - కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే

**పెబ్బేరు ఆగస్టు03 మన నేషనలిస్ట్**

వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తన వ్యక్తిగత భద్రత అధికారి (పీఎస్‌వో) రామకృష్ణ తండ్రి బుచ్చన్న మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం పెబ్బేరు మండలం తిప్పాయిపల్లి గ్రామంలోని వారి నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే, బుచ్చన్న కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా బుచ్చన్న పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రామకృష్ణను, కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాంరెడ్డి, పట్టణాధ్యక్షుడు దయాకర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, యుగేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# 100పడకల గవర్నమెంట్ హాస్పిటల్ లో బయటపడ్డ నిర్లక్ష్యం - ఎక్స్పైరీ సెలైన్ వాడకాలు

**(మన నేషనలిస్ట్) ఆగస్టు 03, పినపాక ప్రతినిధి.**

మణుగూరు:నిరుపేదలకు ప్రాణం పోయాల్సిన ప్రభుత్వ ఆసుపత్రి నిర్లక్ష్యానికి నిలయంగా మారింది. జనరల్ వార్డ్‌లో చికిత్స పొందుతున్న రోగులకు సిబ్బంది ఎక్స్పైరీ అయిన సెలైన్ బాటిల్స్‌ను ఎక్కించిన విషయం తాజాగా వెలుగుచూసింది. ఇది ఆరోపణ మాత్రమే కాదు.. అక్షరాలా నిజం! దీనికి సంబంధించిన ఫోటోలు మరియు ఆధారాలు కూడా ఇప్పుడు బయటపడ్డాయి. ఇంతటి ఘోరమైన నిర్లక్ష్యానికి పాల్పడటం పట్ల స్థానికంగా తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న సిబ్బంది మరియు అధికారులపై ఉన్నతాధికారులు కేవలం నామమాత్రపు విచారణకే పరిమితం కాకుండా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అలాగే భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాలని ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.




# ఖమ్మం లో సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్స్ లీగ్ విజయవంతం

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ ఆగస్టు 3**

ఖమ్మం టీఎన్జీవోఎస్ ఫంక్షన్ హాల్ లో మహబూబ్ కరాటే స్పోర్ట్స్ ఆర్గనైజేషన్ మహబూబ్ సారధ్యంలో సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్స్ లీగ్ నిర్వహించారు. ఖమ్మం జిల్లాలో పలు ప్రాంతాల నుంచి విద్యార్థులు భారీగా తరలివచ్చారు. ఈ టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన కరాటే మాస్టర్స్ కోచ్‌లు క్రీడాకారులు తల్లిదండ్రులు ప్రింటింగ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు మా టీమ్ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రత్యేకంగా సయ్యద్ ఖాజా సయ్యద్ గౌస్ సయ్యద్ ఖాదర్ సయ్యద్ జిలానీ డాక్టర్ అఫ్రీన్ సయ్యద్ ఆరిఫ్ సయ్యద్ సోహైల్ వి సందీప్ రెడ్డి మహబూబ్ కరాటే స్పోర్ట్స్ ఆర్గనైజేషన్ టీమ్ సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# దళితులపై పాలకులు వివక్ష వీడాలి

**ఏజెన్సీలో గిరిజనులతో పాటు దళితులకు సమాన హక్కులు కల్పించాలి**

**ఎస్సీ సబ్‌ప్లాన్ పునరుద్ధరణ, ఇండస్ట్రియల్ రుణాల సబ్సిడీ వెంటనే విడుదల చేయాలి**

**ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమాలు ఉధృతం చేస్తాం**

**డీహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి శ్రీనివాస్**

**కలెక్టరేట్ ముట్టడి విజయవంతం**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో మన నేషనలిస్ట్ ఆగస్టు 03.**

కొత్తగూడెం దళితుల అభివృద్ధి, సంక్షేమం విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న వివక్షపూరిత విధానాలను విరమించి, రాజ్యాంగం కల్పించిన హక్కులను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డీహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. దళితుల సమస్యల పరిష్కారం కోసం డీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నా అనంతరం జిల్లా అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పేరాల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులతో పాటు తరతరాలుగా నివసిస్తున్న దళితులకు కూడా సమాన హక్కులు, సంక్షేమ పథకాల ప్రయోజనాలు, అభివృద్ధి అవకాశాలు కల్పించాలని కోరారు. సాగు చేస్తున్న అసైన్డ్ భూములకు పట్టాలు మంజూరు చేసి భూ హక్కులను రక్షించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ సబ్‌ప్లాన్ పథకాన్ని పునరుద్ధరించి నిధులను పూర్తిగా విడుదల చేయడంతో పాటు, దళిత యువ పారిశ్రామికవేత్తలకు మంజూరైన ఇండస్ట్రియల్ రుణాల సబ్సిడీని వెంటనే విడుదల చేయాలని కోరారు. అలాగే బెస్ట్ అవైలబుల్ స్కీమ్ నిధులు విడుదల చేసి, సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పథకంలో దళిత నిరుపేదలకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రైవేటు రంగంలో ఎస్సీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని, గ్రామాల్లో బెల్ట్ షాపులను నిర్మూలించాలని ఆయన కోరారు. దళితుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకపోతే జిల్లా, రాష్ట్ర స్థాయిలో భారీ ధర్నాలు, రాస్తారోకోలు, కలెక్టర్ కార్యాలయాలు ముట్టడిస్తామని అన్నారు అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ అంకితకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం జిల్లా కార్యవర్గ సభ్యులు గనిగళ్ళ వీరాస్వామి విశంశెట్టి పూర్ణచంద్రరావు కంచర్ల జమలయ్య డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు దొంతమాల చెన్నయ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి కే రత్నకుమారి పోలమూరు ధనలక్ష్మి మద్దాల హరిత జంగం మోహన్ రావు మామిడాల ధనలక్ష్మి వరుసు రామకృష్ణ పొలామూరి శ్రీనివాస్ మండల రాజు, రవికిషోర్ మేదిని లక్ష్మీ దారా లక్ష్మి ఇమ్మానుయేల్ నాగమణి తదితరులు పాల్గొన్నారు






# చంద్రశేఖర్ రెడ్డి దశదిన కర్మ కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**పెబ్బేరు ఆగస్టు03 మన నేషనలిస్ట్**

పెబ్బేరు మండలం యాపర్ల గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు కీ.శే. చంద్రశేఖర్ రెడ్డి దశదిన కర్మ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.





కీ.శే. చంద్రశేఖర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. గౌరవ మాజీ మంత్రి వెంటమండల పార్టీ అధ్యక్షులు వనం రాములు, పట్టణ పార్టీ అధ్యక్షులు, దిలీప్ కుమార్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రె సామి, మాజీ జెడ్పిటిసి పెద్దింటి వెంకటేష్, సత్య రెడ్డి, నాయకులు రాజశేఖర్, మొగులన్న, సోషల్ మీడియా వడ్డె రమేష్, పాతపల్లి గోవిందు, వడ్డే ఈశ్వర్, మూర్తి, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# టాక్సీ ఆటో డ్రైవర్ల వివాదం ఇరు వర్గాలకు పోలీసుల కౌన్సిలింగ్

**వరంగల్ జిల్లా ఆగష్టు 03,మన నేషనలిస్ట్.**

గీసుగొండ, మండలం మచ్చాపూర్ గ్రామ ఆటో అడ్డా వినియోగంపై నెలకొన్న వివాదానికి తెరదించేందుకు గీసుగొండ పోలీసులు రంగంలోకి దిగారు. గీసుగొండ పోలీస్ స్టేషన్‌లో సోమవారం ప్రాంతీయ రవాణా శాఖ (ఆర్టీఏ) అధికారులతో కలిసి మచ్చాపూర్, ఎలుకుర్తి, అరెపల్లి గ్రామాల ఆటో యూనియన్ ప్రతినిధులు, ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అనుమతితో ఏర్పాటు చేసిన ఆటో స్టాండ్‌లను మాత్రమే వినియోగించాలని, ప్రతి ఆటో డ్రైవర్ వాహనానికి సంబంధించిన అన్ని చట్టబద్ధమైన పత్రాలను తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని అధికారులు సూచించారు. మోటారు వాహన చట్టం ప్రకారం నిబంధనలు పాటించడం ప్రతి డ్రైవర్ బాధ్యత అని స్పష్టం చేశారు. ఆటో యూనియన్ పేరుతో ఇతర డ్రైవర్లను అడ్డుకోవడం, బెదిరించడం, చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడం లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మచ్చాపూర్, ఎలుకుర్తి, అరెపల్లి గ్రామాల ఆటో డ్రైవర్లు పరస్పర సహకారం, అవగాహనతో వ్యవహరిస్తూ ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని సూచించారు. భవిష్యత్తులో ఈ అంశంపై ఎలాంటి గొడవలు లేదా వివాదాలు సృష్టించినా సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని గీసుగొండ ఇన్‌స్పెక్టర్ డి. విశ్వేశ్వర్ హెచ్చరించారు. ప్రజలు శాంతి, సామరస్యాలను కాపాడుతూ పోలీసు, రవాణా శాఖ అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.




# కామ్రేడ్ సైదులు తల్లి కేసుమల లక్ష్మమ్మకు సీపీఎం నేతల నివాళి

**నాగర్ కర్నూల్ జూలై 3 మన నేషనలిస్ట్**

నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండల పరిధిలోని మామిళ్లపల్లి గ్రామానికి చెందిన సీపీఎం నాయకుడు కామ్రేడ్ సైదులు తల్లి కేసుమల్ల లక్ష్మమ్మ అనారోగ్యంతో కన్నుమూశారు. ఆమె భౌతికకాయానికి సీపీఎం జిల్లా కార్యదర్శి వి. పర్వతాలు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దేశ్ నాయక్, జిల్లా కమిటీ సభ్యులు శంకర్ నాయక్, మల్లేష్, పార్టీ నాయకులు గుండె మల్లేష్, రాములు తదితరులు పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, లక్ష్మమ్మ మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసి, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.



# భూములు కోల్పోయిన వారికి ఉద్యోగం, 500 గజాల ప్లాటు ఇవ్వాలి

## - బీఎస్పీ పార్టీ ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షుడు సి.హెచ్ కరుణాకర్

**ఇబ్రహీంపట్నం, 03 ఆగస్టు మన నేషనలిస్ట్**

రంగారెడ్డి జిల్లా, ప్రభుత్వ అవసరాల కోసం భూములు తీసుకుని పరిశ్రమలు నెలకొల్పిన సంస్థలలో పర్మినెంట్ ఉద్యోగాలు, ఒక ఎకరానికి 500 గజాల హెచ్ఎండీఏ ప్లాటు కేటాయించాలని బీఎస్పీ పార్టీ ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షుడు సి. హెచ్ కరుణాకర్ కోరారు. సోమవారం ఇబ్రహింపట్నం ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కారక్రమంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇబ్రహీంపట్నం మండలంలోని ఆదిభట్ల ప్రత్యేక పారిశ్రామిక సంస్థ సెజ్ , టీసిఎస్, ఏరోస్పేస్ హెలికాప్టర్, విమానాల విభాగాల తయారీ సంస్థలతో పాటు ఇబ్రహీంపట్నంలోని బీడిఎల్, ఎన్ఎస్జి, ఆక్టోపస్, వైట్ గోల్డ్, క్లస్టర్ పార్కు, త్వరలో ప్రారంభం కానున్న బీఈఎల్ కంపెనీలలో భూములు కోల్పోయిన కుటుంబ సభ్యులకు 70 శాతం ఉద్యోగాలు ఇస్తామన్న గత పాలకులు చెప్పడం జరిగిందన్నారు. కావున 500 గజాల హెచ్ఎండీఏ ప్లాట్ తో పాటు పర్మినెంట్ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా నాయకులు గణేష్, జిల్లా కార్యదర్శి కొండ్రు రఘుపతి, నాయకులు మల్లెల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# అశ్వాపురంలో సీపీఐ ఆధ్వర్యంలో “బాధ్లావు జరూరి హై మార్పు కావాలి“ పోస్టర్ ఆవిష్కరణ

## - సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు...

**(మన నేషనలిస్ట్) 03, పినపాక ప్రతినిధి.**

అశ్వాపురం మండలం,భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో “బాధ్లావు జరూరి హై మార్పు కావాలి“ అనే నినాదంతో నిర్వహించనున్న ఆగస్టు 6 నుండి 12 వరకు ప్రజా చైతన్య యాత్రలు మరియు సెప్టెంబర్ 1న ఢిల్లీలో జరిగే “చలో ఢిల్లీ“ మహా ర్యాలీకి సంబంధించిన పోస్టర్‌ను అశ్వాపురంలో సిపిఐ పార్టీ కార్యాలయం నందు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, కమటం వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు ఐక్యంగా నిరసించాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఉద్యమాలే మార్గమని పేర్కొన్నారు. అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధికి సంబంధించి పలు ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా సీతారామసీతమ్మసాగర్ ప్రాజెక్టు ద్వారా జిల్లా రైతాంగానికి సాగునీరు అందించాలి, బీటీపీఎస్, సీతారామ ప్రాజెక్టు, కేటీపీఎస్‌తో పాటు ఇతర ప్రాజెక్టుల నిర్మాణాల వల్ల భూములు కోల్పోయిన నిర్వాసితులకు తగిన పరిహారం చెల్లించాలి, అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కార్మికుల కోసం ఈఎస్ఐ (జూ×) ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆగస్టు 6 నుండి 12 వరకు నిర్వహించే ప్రజా చైతన్య యాత్రలను, అలాగే సెప్టెంబర్ 1న ఢిల్లీలో జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోసిపిఐ పార్టీ మండల కార్యదర్శి అనంతనేని సురేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి, ఈనపల్లి పవన్ సాయి,ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అక్కినపల్లి నాగేంద్రబాబు,ఏఐటీయూసీ మండలం గౌరవ అధ్యక్షులు జక్కుల రామచంద్రరావు, సిపిఐ మండలం సహాయ కార్యదర్శిలు మేలపుర సురేందర్ రెడ్డి, దండి నాగేష్, రెడ్డిబోయిన వెంకన్న, మద్ది వెంకటరెడ్డి, చింతల రమేష్, రాము, తదితరులు పాల్గొన్నారు.



PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656